## ఇదెక్కడి న్యాయం?.. ట్రంప్‌పై విరుచుకుపడ్డ కమలా హారిస్

పిల్లల ప్రాణాలకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోని ఈ చర్యను అసహ్యకరమైందిగా పేర్కొంటూ ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. జాన్ స్టీవర్ట్ నిర్వహించిన ది వీక్లీ షో పోడ్‌కాస్ట్‌లో పాల్గొన్న హారిస్ ఈ అంశంపై మాట్లాడుతూ ఊగిపోయారు. "ఆ మనిషి తన ధనిక మిత్రుల కోసమే బాల్‌రూమ్ నిర్మించాలనుకుంటున్నారు. ప్రభుత్వం షట్‌డౌన్ సమయంలో తీసుకోవాల్సిన నిర్ణయమేనా ఇది?. అసలు ఆ మనిషి ప్రజల గురించి పట్టించుకోరా? సిగ్గుందా??.. అమెరికాలో పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆహార సహాయం నిలిచిపోయే పరిస్థితిలో ఉంది. ఆకలితో మరణాలు సంభవించే పరిస్థితి నెలకొంది. మరి ఆ చిన్నారుల పరిస్థితి ఏంటి?.. వాళ్ల గురించి ఆ మనిషి కనీసం ఆలోచించరా? అంటూ ఆగ్రహంతో కమలా హారిస్ ఊగిపోయారు. వ్యవస్థను కదిలించడం వేరు, దాన్ని నాశనం చేయడం వేరు. ప్రజలు ఆకలితో బాధపడుతున్న సమయంలో ఈ విధమైన ప్రాజెక్టులు అసహ్యకరమైనవి అని అభిప్రాయపడ్డారు. చిన్నపిల్లలు ఆకలితో బాధపడుతున్న సమయంలో స్నాప్ బెనిఫిట్స్ ముగియబోతున్నాయి. కానీ అధ్యక్షుడు బాల్‌రూమ్ నిర్మాణం గురించి ఆలోచిస్తున్నారు. ఇది అమానవీయం అని కమలా హారిస్ తేల్చేశారు. స్నాప్ అంటే ఇది అమెరికా ప్రభుత్వం నిర్వహించే ఆహార సహాయ కార్యక్రమం, దీని ద్వారా అర్హత కలిగిన పేద కుటుంబాలకు ఫుడ్ స్టాంప్స్ లేదంటే కార్డుల ద్వారా నెలకు కొన్ని డాలర్లు అందిస్తారు. ఈ డబ్బుతో వారు ఆహార పదార్థాలు కొనుగోలు చేయగలుగుతారు.ఇదిలా ఉంటే.. వైట్‌హౌజ్‌లోని ఈస్ట్ వింగ్‌లోని భాగాన్ని కూల్చేసి అత్యాధునికంగా బాల్‌రూమ్‌ను నిర్మించే ప్రయత్నంలో ట్రంప్ ఉన్నారు. ఈ ప్రాజెక్టుకు 300 మిలియన్ డాలర్ల ఖర్చు అవుతుందని అంచనా. అయితే.. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తిగా ప్రైవేట్ విరాళాలతోనే కట్టబడుతున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. అయినప్పటికీ విమర్శలు మాత్రం ఆగడం లేదు. డెమోక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య హెల్త్ ఇన్సురెన్స్ సబ్సిడీ, ఫారిన్‌ఎయిడ్.. ఇతరత్రా ఫెడరల్ బడ్జెట్ విషయంలో మనీ బిల్లులపై సెనేట్‌లో ఏకాభిప్రాయం(13 సార్లు ఓటింగ్ జరిగినా) కుదరలేదు.దీంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంటే.. జీతం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులు పని చేయాల్సిన పరిస్థితి అన్నమాట. దీంతో ఫుడ్ బెనిఫిట్స్, మిలిటరీ పే, ఇతర సంక్షేమ పథకాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నేటితో షట్‌డౌన్ 31వ రోజుకి చేరుకుంది. పోలిమార్కెట్ బెట్టింగ్ అంచనాల ప్రకారం, నవంబర్ 16 తర్వాతే షట్‌డౌన్ ముగిసే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

## ఉషకు మతం మారే యోచన లేదు : జేడీ వాన్స్

తన మతాంతర వివాహం తన వ్యక్తిగత విషయమని, అయినప్పటికీ తాను పబ్లిక్ ఫిగర్‌ను కావడం వల్ల విమర్శలను పట్టించుకోకుండా ఉండలేనని తెలిపారు.ఉష క్రిస్టియన్ మతస్థురాలు కాదని, మతం మారే యోచన లేదని స్పష్టం చేశారు. జేడీ వాన్స్ ఇటీవల మిసిసిపిలో టర్నింగ్ పాయింట్ యూఎస్‌ఏ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందువుగా ఉన్న తన భార్య ఏదో ఒకరోజు క్రైస్తవంలోకి మారొచ్చని వ్యాఖ్యానించారు. దీనిపై విమర్శలు వచ్చాయి.

## రేవంత్.. తుపాకీ వెంకట్రావులా మభ్యపెడుతుండు

మభ్యపెడుతున్నాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సెటైర్లు వేశారు.జూబ్లీహిల్స్‌లో ప్రచారంలో పాల్గొన్న ఇయన మీడియాతో మాట్లాడుతూ.. పక్కా మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మూర్ఖపు మాటలు మానుకోవాలని అన్నారు. బీజేపీ తో కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కైందని.. అందుకే మంత్రులు భారీ ఎత్తున అవినీతి పాల్పడుతున్నా కమలనాథులు అసలు నోరెత్తడం లేదని కామెంట్ చేశారు.రేవంత్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిందని, హైదరాబాద్‌లో వ్యాపారాలు చేసేవారు నిండా మునిగారని అన్నారు. మరోవైపు రియల్ ఎస్టేట్ కుప్పకూలి ఆర్థికంగా అంతా కుదేలయ్యారని ఫైర్ అయ్యారు. చివరకు రైతులు పండించిన పంటను కొనుగోలు చేసే నాథుడే లేడని.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దైందని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు.

## ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా విజయోత్సవాలు

తెలంగాణ రైజింగ్‌తో పాటు తెలంగాణ ఆవిర్భావం, అభివృద్ధి అంశాలు కలగలిపి ఒక సమగ్ర ప్రణాళికతో ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణపై ప్రభుత్వ సలహాదారు కే కేశవరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావం ఎలా సాధించాం, కొత్త రాష్ట్రంలో ఎన్ని విజయాలు నమోదు చేశాం, భవిష్యత్తు లో తెలంగాణ రాష్ట్రం ఏం సాధించబోతుంది అనే విషయాలను ప్రపంచానికి వివరించే విధంగా కార్యక్రమాలు ఉండాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. పెట్టుబడిదారులను ఈ విజయోత్సవానికి ఆహ్వానిస్తున్నామని అన్నారు. పెద్ద ఎత్తున %మీఖ% లు జరిగేలా వాతావరణం ఉండాలని సూచించారు. దుబాయ్ ఫెస్టివల్ పూర్తిగా దుబాయ్ పట్టణానికి దూరంగా జరుగుతుంది, అదే పద్ధతిలో మన రాష్ట్రంలోనూ ఫ్యూచర్ సిటీలో కొన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు.

## కేసీఆర్ కుటుంబం నుంచి ఎన్ని కోట్లు కక్కించారు?

అయిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.ఎన్నికల సందర్భంగా అభయహస్తం పేరుతో మేనిఫెస్టోను ప్రకటించిందని అది అభయస్తం కాదు భస్మాసుర హస్తం అని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 23 నెలల పాలనపై 'బూటకపు హామీలు మోసపూరిత వాగ్దానాలు' పేరుతో ఇవాళ బీజేపీ చార్జిషీట్ విడుదల చేసింది. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు ఈ చార్జిషీట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు.. కేసీఆర్ కుటుంబం దోచుకున్న డబ్బులను కక్కించి కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేస్తామని రాహుల్ గాంధీతో చెప్పించారని మరి కేసీఆర్ కుటుంబం వద్ద ఎన్ని కోట్లు కక్కించారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మొదటి హామీగా ప్రతిరోజు ప్రజాదర్బార్?ను నిర్వహిస్తామని చెప్పిన హామీ ఇచ్చిందని ఫస్ట్ హామీనే అమలు చేయలేకపోయిందని ధ్వజమెత్తారు. 111 జీవో రద్దు చేయడం వెనుక లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని గతంలో ఆరోపించిన కాంగ్రెస్ ఇప్పుడు తానే దోపిడికి పాల్పడుతోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇక్కడ దోచుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని 30 శాతం కమీషన్ సర్కార్ అని ఆరోపించిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ కమిషన్లు తీసుకుంటోదని ఈ విషయాన్ని స్వయంగా సెక్రటేరియట్ వద్ద కాంట్రాక్టర్లే చెబుతున్నారన్నారు. రేవంత్ సర్కార్ లో మంత్రులు ఎంత పర్సంటేజ్ తీసుకుంటున్నారో కావాలంటే ఆడియో వినిపించాలంటే వినిపిస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు రూ. 12 ఇస్తామని హామీ ఇచ్చి ఎంత మంది డ్రైవర్లకు ఆ డబ్బులు ఇచ్చారో చెప్పమన్నారు.

## కంటితుడుపు చర్యలు కాదు..
## రైతులను కష్టకాలంలో ఆదుకోవాలి

పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మొంథా తుపాన్ కారణంగా పంట నష్టపోయి రోదిస్తున్న అన్నదాతలను ప్రభుత్వం తక్షణ సాయంతో ఆదుకోవాలని, కేవలం రూ.10 వేలతో కంటితుడుపు చర్యలు కాకుండా వరి పంటకు ఎకరాకు రూ.25 వేలు, పత్తి పంటకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో తిరగనివ్వమని ఎమ్మెల్యే హెచ్చరించారు.మొంథా తుపాన్ కారణంగా నియోజకవర్గంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన వర్షానికి పంట నష్టం జరిగిన హుజూరాబాద్ మండలంలోని జూపాక, రాంపూర్ గ్రామాల్లో పర్యటించి రైతులను పరామర్శించి ఓదార్చారు. అకాల వర్షం కారణంగా అన్నదాతల ఆరు నెలల కష్టం బూడిద పాలు కాగా కన్నీళ్లు తుడవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 10 వేలు ప్రకటించి చేతులు దులుపుకోవడం ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి రైతుల పై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని కౌశిక్ రెడ్డి అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 30 వేల ఎకరాలకు పైగా వరి, పత్తి పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనాలు చెబుతుంటే అధికారులు మాత్రం కేవలం 825 ఎకరాలు మాత్రమే పంట నష్టం జరిగిందని ప్రభుత్వానికి నివేదికలు అందించడం దారుణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో అన్నదాతలు రోదిస్తున్న తీరు చూసి కలత చెందానని, క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం అందించే వరకు పోరాటం చేస్తానని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు నామమాత్రంగా కాకుండా పంట నష్టం జరిగిన ప్రతి గ్రామంలో క్షేత్ర పరిశీలన జరిపి వాస్తవ నివేదికలు ఉన్నతాధికారులకు అందించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే, స్వయంగాతానే పరిశీలిస్తానని హెచ్చరించారు. ?ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమం
## రెండు కళ్లలా ముందుకెళ్తున్నాం

ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని గడచిన 22 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడతాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తన నివాసంలో రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిలతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...బి ఆర్ ఎస్ తన పదేళ్ల పాలనలో భవిష్యత్తులో కోలుకోలేనివిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ఊహకు అందని రీతిలో విధ్వంసం సృష్టించింది. అయినా కూడా ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ 22 నెలల్లోనే తెలంగాణలోని ప్రతి పౌరుని హృదయాలలో ఒక స్థానాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం సంపాదించుకుంది.

# తెలంగాణ ధనిక రాష్ట్రం అని వదిలేస్తే కుదరదు

క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాణనష్టం, పంటనష్టం, పశుసంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోండని చెప్పారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని వదిలేస్తే కుదరదు, మంత్రులు, కలెక్టర్లు నివేదికలు రెడీ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు.తుపాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవాలి. కేంద్రం నిధుల విషయంలో అలసత్వం వద్దు. తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించండి. సమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయి. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. నాలాల కబ్జాలను తొలగించాల్సిందే.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు. పది మంది కోసం పదివేలమందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దు.. దీనిపై అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకు వెళ్లాలి. వరదలు తగ్గిన నేపథ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి. వరదల్లో ప్రాణ నష్టం జరిగినచోట రూ.5 లక్షలు పరిహారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. ఇందుకు సంబధించి వివరాలు సేకరించండి.. పంటనష్టం, పశు సంపద నష్టపోయిన చోట వారికి పరిహారం అందించాలి.. ఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలి.ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి. స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలి. ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దు. క్షేత్రస్థాయిలో ఒక కో-ఆర్డినేషన్ కమిటీ వేసుకుని పనిచేయాలి. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైంది. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. అధికారులు నిర్లక్ష్యం వదలండి క్షేత్రస్థాయికి వెళ్లండి.. కలెక్టర్లు కూడా ఫీల్డ్ విజిట్స్ చేయాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ పరిధిలో భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పర్యటించారు. హన్మకొండలోని సమ్మయ్యనగర్, కాపువడా, వరంగల్ లోని పోతన నగర్ లో వరద బాధితుల ప్రాంతాలను పరిశీలించారు.బాధితులతో మాట్లాడారు. ఆదుకుంటామని తెలిపారు. మెంథా తుఫాన్ దాటికి వరంగల్ నగరం అతలాకుతలం అయ్యింది. రెండు రోజుల పాటు వరద ముంచెత్తింది. గోపాలపురం చెరువు తెగడంతో వరద పోటెత్తింది. పలు కాలనీలను ముంచెత్తడంతో పాటు సామాగ్రి అంతా దెబ్బతింది. వరంగల్ నగరం పరిధిలోని ఈ ప్రాంతాలను పరిశీలించేందుకు శుక్రవారం వచ్చిన సీఎం సుడిగాలి పర్యటన జరిపారు. మూడు కాలనీలను పరిశీలించారు. సీఎం రాక సందర్భంగా ముందుగానే అధికారులు ఏర్పాట్లను చేశారు. వరద బాధితులతో మాట్లాడించారు. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి సీఎం వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు.సీఎం నగరానికి రావడంతో నగర సీపీ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరం పరిధిలో సీఎం పర్యటించిన ప్రాంతాల్లో ముందుగానే ట్రాఫిక్ ను నిలిపివేశారు. ఆ ప్రాంతాలకు వాహనాలు వెళ్లకుండా బందోబస్తు చేశారు. సీఎం వచ్చి వెళ్లే దారిలో ప్రధాన రహదారుల వెంట అరగంట పాటు ట్రాఫిక్ ను నిలిపివేయడం వల్ల ఇబ్బందులు పడ్డారు. సీఎం, మంత్రులు పర్యటించిన అనంతరం అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష చేశారు. వరద బాధితులను ఆదుకునే విధంగా దిశ నిర్దేశం చేశారు. సీఎం పర్యటన సందర్భంగా బాధితులకు తగిన సహాయం అందుతుందని ఎదురు చూస్తున్నారు. వరద వల్ల నష్టపోయిన బాధితులు మాత్రం ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరైనా మరణిస్తే వారి స్థానంలో పోటీ పెట్టకూడదనే సంప్రదాయాన్ని బీఆర్ఎస్ పార్టీ తుంగలో తొక్కిందని ఆరోపించారు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. గతంలో పీజేఆర్ మరణించినప్పుడు బీఆర్ఎస్ దుర్మార్గంగా వారి అభ్యర్థిని నిలబెట్టిందని మండిపడ్డారు. నగరానికి గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత పీజేఆర్‌దేనని కొనియాడారు. అలాంటి పీజేఆర్‌పై పోటీకి దింపిన బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌లో కూడా సెంటిమెంట్‌ను నమ్ముకున్నారని ఆరోపించారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా ఈ ప్రాంతానికి వచ్చారా అని నిలదీశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు వస్తే వారికి వాతలు పెట్టాలని ఓటర్లకు సూచించారు. నవీన్‌ను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని హామీ ఇచ్చారు.'మొంథా' తుపాను కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై సమగ్ర నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్ద ఉన్న సమాచారాన్ని కూడా కలెక్టర్లకు అందజేయాలని సూచించారు.అన్ని నివేదికలను క్రోడీకరించి నిర్దిష్ట నమూనాలో కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని ఆయన అన్నారు. తుపాను నష్టాల నేపథ్యంలో కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి కృషి చేయాలని, ఈ విషయంలో అధికారులు అలసత్వం వహించకూడదని ఆదేశించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. తెలంగాణ ధనిక రాష్ట్రమైనప్పటికీ, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వదులుకునే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం అందజేస్తుందని ప్రకటిచారు.

# ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారు

తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు.మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ఫైర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు.ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ఫైర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు

భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు. 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ నాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు.దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతేడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని చెప్పుకొచ్చారు. అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దేశ వైదిక గుర్తింపు, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, ఆర్యసమాజ్ 150 ఏళ్ల సేవలకు సంబంధించిన స్మారక నాణేలను ప్రధాని విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం పరిధిలోగల కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా సంతాపం తెలిపారు. ప్రధాని మోదీ ఈ ఘటనపై'ఎక్స్' పోస్ట్‌లో 'ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అత్యంత బాధాకరం. తమ సన్నిహితులను,కుటుంబసభ్యులను కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ప్రాణాలు కోల్పోయిన వారి బంధువులకు పీఎం ఎన్ ఆర్ ఎఫ్ ద్వారా రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50,000 మంజూరు చేస్తున్నాం' అని పేర్కొన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ 'వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. మరణించిన భక్తుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన భక్తులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ ఘటనపై స్పందిస్తూ 'తొక్కిసలాట ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. మరణించిన భక్తుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన భక్తులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ మధ్య విభేదాలున్నట్టు చిత్రిస్తూ బీజేపీ చరిత్రను వక్రీకరించింది

అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకుండా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఒకసారి నిషేధం విధించారని ఆయన వాదించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కువగా శాంతిభద్రతల పరిస్థితి తలెత్తడానికి బీజేపీ-ఆర్ఎస్ఎస్ కారణమని తాను భావిస్తున్నట్టు చెప్పారు. పటేల్ హయాంలో నిషేధం విధిస్తే 2024లో బీజేపీ ప్రభుత్వం ఆ నిషేధాన్ని ఎత్తివేసిందని, ఇప్పుడు మళ్లీ ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించాలని అన్నారు. కశ్మీర్ మొత్తాన్ని దేశంలో కలపాలని సర్దార్ పటేల్ కోరుకున్నారని, అందుకు అప్పటి ప్రధాని నెహ్రూ నిరాకరించారని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేసిన క్రమంలో ఖర్గే తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సర్దార్ పటేల్ అప్పట్లో జన్‌సంఘ్ పార్టీ సంస్థాపక అధ్యక్షుడు, ఆర్ఎస్ఎస్ నేత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి రాసిన లేఖను ఖర్గే ప్రస్తావిస్తూ, మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన పరిస్థితిని ఆర్ఎస్ఎస్ సృష్టించిందని ఆ లేఖలో పటేల్ పేర్కొన్నట్టు తెలిపారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ మధ్య విభేదాలున్నట్టు చిత్రిస్తూ బీజేపీ చరిత్రను వక్రీకరించిందని ఖర్గే తప్పుపట్టారు. అయితే నెహ్రూ, పటేల్ మధ్య చక్కటి సంబంధాలు ఉండేవని, ఇద్దరూ ఒకరినొకరు ప్రశంసించుకునే వారని తెలిపారు.అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతి అయితే, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి అని, వీరిద్దరూ గొప్ప నేతలని ఖర్గే కొనియాడారు. పటేల్ ఉక్కు మనిషి అయితే, ఇందిరాగాంధీ ఉక్కు మహిళ అని, ఇద్దరూ దేశానికి ఎంతో సేవ చేశారని, దేశ ఐక్యతకు పాటుపడ్డారని అన్నారు. 'ఇది కాంగ్రెస్ చరిత్ర... కాంగ్రెస్ కంట్రీబ్యూషన్' అని ఖర్గే పేర్కొన్నారు.ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ వెంటనే స్పందించింది. కాంగ్రెస్ పార్టీ పటేల్ పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని తప్పుపట్టింది. పటేల్ వారసత్వాన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడు ఆర్ఎస్ఎస్‌పై దాడికి ఆయన పేరును వాడుకుంటోందని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. 'ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు. ఇండియన్ నాజీ కాంగ్రెస్. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా ఆర్ఎస్ఎస్‌పై నిషేధాన్ని కోర్టు ఎత్తివేసింది. ఆర్ఎస్ఎస్ రాజకీయేతర సంస్థ అని, ఆ సంస్థ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పాల్గొనవచ్చని కోర్టు చెప్పింది. ఇది సహించలేని కాంగ్రెస్ పార్టీ.. పీఎఫ్ఐ, ఎస్‌డీపీఐ, ఎంఐఎంలకు బాసటగా ఉంటూ దేశ సంక్షేమం కోసం పాటుపడుతున్న ఆర్ఎస్ఎస్‌పై విషం చిమ్ముతోంది' అని ఆయన అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆరెస్సెస్)పై నిషేధం విధించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరోసారి డిమాండ్ చేశారు. దేశంలో ప్రస్తుతం దిగజారిన శాంతిభద్రతల పరిస్థితికి బీజేపీ, ఆరెస్సెస్సే కారణమని ఆరోపించిన ఆయన, ప్రధాని మోదీ నిజంగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఆశయాలను గౌరవిస్తుంటే వెంటనే ఆరెస్సెస్‌ను నిషేధించాలని అన్నారు.గాంధీ మరణించిన తర్వాత ఆరెస్సెస్ ఎలా సంతోషించిందో వివరిస్తూ, ఆరెస్సెస్‌ను నిషేధించడం తప్ప మరో మార్గం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి అప్పట్లో సర్దార్ పటేల్ లేఖ రాసిన విషయాన్ని ఖర్గే గుర్తు చేశారు.

# రేవంత్ వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని దెబ్బతీశాయి



భారత్ స్పందించలేదు అని చెప్పి దేశ గౌరవాన్ని దెబ్బతీశారు.సీఎం వ్యాఖ్యలు పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసిన మన సైనికుల ధైర్యసాహసాలకే అవమానం. భారతదేశంలోని ప్రతి వీధి మన జవాన్ల సాహసంపై గర్వంతో నిండింది. ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది.. ఇది ఉగ్రవాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కఠిన చర్యకు ప్రతీక. భారత ప్రజలకు, దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా పాకిస్థాన్ గురించి సీఎం చేసిన వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని, సైనికుల ధైర్యసాహసాలను అవమానించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఉద్దేశించి రేవంత్ రెడ్డి కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పాకిస్థాన్ మనపై దాడి చేసినా భారత్ స్పందించలేదన్న అర్థం వచ్చేలా సీఎం మాట్లాడారని బండి సంజయ్ ఆరోపించారు. "జూబ్లీహిల్స్‌లో భారత్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయన వ్యాఖ్యలు పాకిస్థాన్‌లోని ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసిన మన సైనికుల ధైర్యసాహసాలకు అవమానం" అని బండి సంజయ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.ప్రతి భారతీయుడు మన జవాన్ల సాహసం పట్ల గర్వపడుతున్నాడని ఆయన తెలిపారు. "ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఇది ఉగ్రవాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న కఠిన చర్యలకు ప్రతీక. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు, భారత ప్రజలకు సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి," అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ఈ కులవివక్షతను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం.

**– ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్నీ ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.జస్టిస్ బిఆర్ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నుండి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " బి.ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగింది. గవాయి స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తులు ఉంటే ఈ దాడి జరిగి ఉండేదా అని ప్రశ్నించారు.అందువల్లనే ఈ దాడిని దళితుల మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. గవాయి దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని , కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు.ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు. డిల్లీ పోలీసులు ఎందుకు ఇప్పటికీ కేసు ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నించారు ?సుప్రీం కోర్టు సుమోటోగా కేసు ఎందుకు స్వీకరించలేదు అన్నారు ? జాతీయ మానవ హక్కుల కమిషన్ మౌనంగా ఉండిపోయింది అని ప్రశ్నించారు.ఇలాంటి పరిస్థితుల్లో దళితులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు.దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు.దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే ,మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడుతున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు.విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని అన్నారు." విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా ? శిక్షలు వేయరా? అరెస్టులు చేయరా ? ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షతను దళిత సమాజం గట్టిగా ఎదుర్కోవడానికి సిద్ధమవుతుంది అన్నారు.దళితుల మీద దాడులకు పాల్పడితే సహించేది లేదని అన్నారు.ఇప్పటికే దేశంలో కులాంతర వివాహాలు చేసుకున్న, మీసాలు పెంచుకున్న ,స్కూళ్ళలో మంచి నీళ్ళు తాగిన దళితులను నిర్దాక్షిణ్యంగా హత్యలు చేస్తున్నారని అన్నారు.దీనికి ఎక్కడో చోట తగిన ముగింపు జరగాల్సిన అవసరం ఉంది.అందుకే జస్టిస్ బిఆర్ గవాయి కి న్యాయం జరగాలని జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ లో జరుగుతున్న దళితుల ఆత్మగౌరవ పోరాటం కేవలం అరంభం మాత్రమే ఇక జాతీయ స్థాయిలో ఉద్యమం ఉదృతం చేస్తామని అన్నారు. ఈ నెల 17 న ఛలో డిల్లీకి పిలుపునిస్తున్నామని , దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున దళితులను సమీకరించి దళిత ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు.జస్టిస్ గవాయి విషయంలో రాజకీయ పక్షాల వైఖరి ద్వంద్వ విధానంతో ఉందని అన్నారు.ఇది రాజ్యాంగం మీద దళితుల మీద దాడి అని ఖండించిన రాజకీయ పక్షాలు నేరస్తుడి మీద కేసులు పెట్టాలని , శిక్షించాలని ఎందుకు డిమాండ్ చేయలేదు అని అన్నారు. ఈ ద్వంద్వ వైఖరిని మా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గవాయి మీద దాడి దళితుల మీద, రాజ్యాంగం మీద , న్యాయవ్యవస్థ మీద జరిగినా దాడిగా భావించి జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్ళు దేశభక్తులు , రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్ళు దేశ ద్రోహులు అని అన్నారు.



ధర్మాలు మమ్మల్ని పశువుల కన్నా హీనంగా చూస్తే రాజ్యాంగం మమ్మల్ని మనుషులుగా గుర్తించింది.రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఇక సిద్దమవుతాం అందులో భాగంగా నవంబర్ 17 న ఛలో డిల్లీకి దళితులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ , కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు నరసప్ప మాదిగ , తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు లోకేష్ మాదిగ , మహారాష్ట్ర అధ్యక్షులు అజిత్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర నేత జాన్సన్ మాదిగ , ఉత్తరాఖండ్ రాష్ట్ర అధ్యక్షులు ఆశిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపు వచ్చె టీచర్ ఉద్యోగం పాయె

**మేకార్తి దినపత్రిక నవంబర్ ప్రతినిధి**



మద్యం టెండర్లలో పాల్గొన మహిళా టీచరు ఏకంగా ఉద్యోగమే పోయింది. ఈ ఘటన మహబూబ్నగర్ లో చోటుచేసుకుంది. రాంనగర్ బాలికల పాఠశాల పీఈటీ పుష్ప.. మద్యం టెండర్లో పాల్గొని, ధర్మపూర్ వైన్ షాప్ దక్కించుకుంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి టెండర్లకు అర్హులు కాదని నిబంధనలు ఉండటంతో ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ చేపట్టిన విద్యా శాఖ అధికారులు.. పీఈటీ పుష్పను సస్పెండ్ చేశారు.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 417 వ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని మహామాయ దేవి ఆలయంలో కొలువుదీరిన వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష అభిషేకం, అర్చనలు, స్వామివారి మూల మంత్ర హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మేర్గోజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాళ్లబండి భాస్కర్, గౌరవాధ్యక్షులు రాళ్లబండి నాగరాజు,పోలోజు శ్రీహరి, మేర్గోజు నారాయణ,మేర్గోజు రామచంద్రం, వినోద్,మేర్గోజు జనార్ధన్, మేర్గోజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 హైదరాబాద్**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని బంజారా నగర్ ఆనంద్ నగర్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి వర్షా, మాజీ ఎంఎల్సీ రాముల నాయక్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు ప్రచారంలో భాగంగా విప్ ఆది శ్రీనివాస్ రాములు నాయక్ తో కలిసి సరదాగా చాయ్ పెట్టి దోసలు వేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు..జూబ్లీహిల్స్ ఉప ఏన్నికల్లో నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపునిచ్చారు.

## ఎల్ వో సి పత్రాన్ని అందజేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**మేకార్తీ దినపత్రిక నవంబర్ 2 జనగామ ప్రతినిధి కర్రోళ్ల అన్నమ్మ.**

లి జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మద్దూరు మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన కొడాలి పూర్ణచంద్రరావు కి వారి వైద్య చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 1,75,000/- (ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయల) విలువైన ఎల్ఓసి పత్రాన్ని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.

# తల్లిదండ్రులు లేని యువతి వివాహానికి 50 కిలోల బియ్యం సహాయం

**– ఆకుల మురళీమోహన్ గౌడ్ అమ్మ ఫౌండేషన్ చైర్మన్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ముస్తాబాద్**



ఇద్దరు ఆడపిల్లలకు తల్లి దండ్రులు చిన్నప్పుడే మృతి చెందగా బండలింగంపల్లి ప్రక్కనే వున్న గోపాల్పల్లిలోని దొమ్మాట రాములు చంద్రవ్వలు జ్యోత్స్న,జ్యోతికలను పెంచి పోషించారు పెంచిన తండ్రి చనిపోయాడు ఇద్దరిలో పెద్ద అమ్మాయి జ్యోత్స్న దివ్యాంగురాలు చిన్నమ్మాయి జ్యోతిక నవంబర్ 7 న వివాహం పి చేతిలో చిల్లి గవ్వ లేకపోవడం రిపోర్టర్ శ్రనివాస రాజు నా దృష్టికి తీసుకురాగా నా వంతుగా 50 కిలోల క్వాలిటీ బియ్యం సహాయం చేయటం జరిగింది అలాగే చేపూరి రాజేశం గుప్త 50 కిలోల క్వాలిటీ బియ్యంఆకుల నాగభూషణం రాజశేఖర్ గౌడ్ 1500 రూ నాకు అందించటం వారి ఇంటివద్ద కు వెళ్ళి సహాయం అందించాము. వారికి అమ్మ ఫౌండేషన్ పక్షాన కృతజ్ఞతలు మన చిన్న సహాయం వారి జీవితంలో పెద్ద వెలుగు మనవతా హృదయంతో దాతలు ఫోన్ పే నంబర్ 9502760046 సహాయం అందించగలరు

# ఎల్ వో సి పత్రాన్ని అందజేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి




**మేకార్తీ దినపత్రిక నవంబర్ 2 జనగామ ప్రతినిధి కర్రోళ్ల అన్నమ్మ.**

జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మద్దూరు మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన కొడాలి పూర్ణచంద్రరావు కి వారి వైద్య చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 1,75,000/- (ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయల) విలువైన ఎల్ఓసి పత్రాన్ని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.

# ఏపీ తొక్కిసలాట జరిగి అమాయకులు చనిపోవడం బాధాకరం.

**– చనిపోయిన వారికి నివాళులు అర్పించారు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 హైదరాబాద్**



కాశీబుగ్గలో ఒక ప్రైవేటు వ్యక్తి వెంకటేశ్వర ఆలయం నిర్మించారు. కార్తీక మాసం ఏకాదశి కావడంతో, ఎక్కువ మంది భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే నిర్వాహకులు కనీసం పోలీసులకు గానీ, అధికారులకు గానీ సమాచారం ఇవ్వలేదు. ఒక్క ప్రాణం కూడా పోకూడదని ప్రభుత్వం కృషి చేస్తుండగా, ప్రైవేటు కార్యక్రమాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుని అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం.ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాము...ఏపీ సీఎం

# పేదలను ఉద్ధరిస్తడని గద్దెనెక్కిస్తే, ఉన్న ఇండ్లనే కూల్చి రోడ్డున పడేసిండు రేవంత్ రెడ్డి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ప్రతినిధి**




సర్దుకునేందుకు సమయమైనా ఇవ్వకుండా 'హైడ్రా' బుల్డోజర్లు ఆగం చేసినయి కష్టపడి కట్టుకున్న ఇండ్లు, కండ్ల ముందే నేలమట్టమైతే తల్లడిల్లుతున్నయి ప్రాణాలు పేదలంటే ఎందుకింత అలుసు? పెద్దల ఇండ్లను ఇట్లనే కూల్చగలవా?

# పేదింట్లో వెలిగిన ఆణిముత్యం

**మేకార్తీ దినపత్రిక నవంబర్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



జగదేకపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన తప్పెట్ల సంధ్య హైడ్రోజియాలిజిస్టుగా ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి-సత్యనారాయణ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. ఆ కుటుంబంలో పెద్ద కుమార్తె సంధ్య యూపీ ఎస్సీలో ఫలితాలలో 29వ ర్యాంకుతో ప్రతిభ చాటింది. సంధ్య మాట్లాడుతూ విద్య పేదరికం, పట్టుదల, కృషి, ఏకాగ్రత ,ఉంటే ఏదైనా సాధించవచ్చునని సంధ్య అన్నారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామ ప్రజలు అభినందించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 హైదరాబాద్ ప్రతినిధి**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని మాజీ ఎంఎల్సీ రాముల నాయక్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు ప్రచారంలో భాగంగా విప్ ఆది శ్రీనివాస్ రాములు నాయక్ తో కలిసి సరదాగా చాయ్ పెట్టి దోసలు వేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు..జూబ్లీహిల్స్ ఉప ఏన్నికల్లో నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపునిచ్చారు.

# మూసాపేట్ మెజెస్టిక్ గార్డెన్స్ లో మున్నూరు కాపు,కాపుల ఆత్మీయ సమ్మేళనం



**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ప్రతినిధి**

సమావేశంలో పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ నేతలు శ్యామ్ మోహన్, ఈరవత్రి అనిల్, వినయ్ , ఆకుల లలిత, కేకే మహేందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి,సత్తు మల్లేష్ ,ఇతర ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన మున్నూరు కాపు, కాపులు..నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపు,కాపులు ఐక్యం..మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు.

## మానవతా విలువలు కలిగిన వ్యక్తి సత్యనారాయణ

**- బి.ఆర్.ఎస్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 2**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ గొప్ప మానవతా విలువలు కలిగిన వ్యక్తి అని, ఇపుడు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమైన విషయం అని, హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో సత్యనారాయణ చిత్రపటానికి చేతిరెడ్డి సందీప్ రెడ్డి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ ఇంటికి వెళ్లిన చాలా ఆప్యాయంగా మాట్లాడేవారు అని, చివరి సారిగా ఆయనను హాస్పిటల్ లో కలిసి పరామర్శించానని తెలిపారు..రాష్టానికి హరీష్ రావు లాంటి గొప్ప నాయకుడిని అందించిన ఆయన ఎక్కడున్న ఆయన ఆత్మకి శాంతి చేరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు..

## మొన్న సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు చేసినందుకు రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై

**- రాస్తారోకో చేసిన బిజెపి నాయకులు**
**- గంభీరావుపేట మండల అధ్యక్షుడు బిజెపి కోడె రమేశ్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని కోడె రమేష్ అనంతరం మాట్లాడుతూ.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొన్న జరిగిన ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండించారు. మోదీ పాకిస్తాన్ టెర్రరిస్టుల పుల్వామా దాడికి సైనిక ప్రతి చర్య ఆపరేషన్ సింధూర్ చేసి దేశ గర్వం, ప్రజల విశ్వాసానికి ప్రతీక. అలాంటి నాయకుడిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమేనన్నారు రేవంత్ రెడ్డి వెంటనే ప్రజల ముందు క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ లాభం కోసం వ్యక్తిగత స్థాయిలో దూషణలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని రేవంత్ రెడ్డి మాటల వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ కుట్రను ప్రజలు గుర్తించారని మేము మోదీ గౌరవం కోసం ఎప్పటికీ నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్వోత్తమ్ సత్యం చంద్రం యాదవ్ శ్రీనివాస్ రమేష్ నవీన్ నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల లో బిజెపి శ్రేణులు ప్రచారం లో బోరబండ డివిజన్ ప్రచారం లో జోరు



**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయి.నాయకులు జిల్లా స్థాయి నాయకులు అందరూ బూత్ ల వారీగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది అలాగే బూత్ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలకు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు శ్రీకర్ రావు పద్మయ్య ఏనుగుల తిరుపతి సత్యమూర్తి కృష్ణమోహన్ రాజు యశ్వంత్ మరియు స్థానిక నాయకులు బూత్ కమిటీ అధ్యక్షులు సభ్యులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఎస్ఎఫ్ఐ హైద్రాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినూత్న ప్రదర్శన ఫీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని దున్నపోతుకి వినతిపత్రం..

**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 హైదరాబాద్**




ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లెనిన్ గువేరా,అశోక్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని దున్నపోతుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మొద్దు నిద్ర వీడి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనీ దున్నపోతుకి వినతి పత్రం ఇచ్చామని అన్నారు 8,500 పెండింగ్లో ఉన్నాయి. ఫీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల కాకపోవడం తో పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విద్యారంగ సమస్యలు ప్రరీస్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు లేని యడల భవిష్యత్ లొ పెద్దఎతున్న విద్యార్థి లోకాన్ని కదిలించి అందొనలు చేపడతామని ప్రభుత్వాన్ని ఎచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా జిల్లా సహయ కార్యదర్శి రజినీకాంత్ నాయకులు అర్జున్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వరం లోని రామనాథస్వామి దేవాలయం

**రామేశ్వరం లోని రామనాథస్వామి ఆలయ చరిత్ర అనేది అనేక శతాబ్దాలుగా విస్తరించి ఉంది. పురాణాల ప్రకారం, శ్రీరాముడు లంకకు వెళ్లే ముందు రామేశ్వరం తీరం వద్ద శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజించాడు.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ప్రతినిధి**

తర్వాత పాండ్య వంశం 12వ శతాబ్దంలో ఆలయాన్ని విస్తరించింది. జాఫ్నా రాజులు జేయవీర సింహై ఆరియాన్ మరియు గుణవీర సింహై ఆరియాన్ దానిని మరమ్మతు చేశారు. ముత్తురామలింగ సెతుపతి రాజు పొడవైన కారిడార్లను నిర్మించాడు. ఇది భారతదేశంలోని ఏ హిందూ ఆలయంలోనైనా పొడవైనది.

ఆలయం జ్యోతిర్లింగం మరియు చార్ధామ్ యాత్రా స్థలంగా ప్రసిద్ధి పొందింది. ఇది శైవులు, వైష్ణవులు, స్మార్తులు అందరికీ పుణ్యక్షేత్రంగా భావించబడుతుంది.

పౌరాణిక నేపథ్యం రామనాథస్వామి ఆలయం చుట్టూ ఉన్న పురాణం రామాయణంతో సన్నిహితంగా ఉంది. లంక యుద్ధానికి బయలుదేరే ముందు శ్రీరాముడు సముద్రతీరంలోని ఈ ప్రదేశంలో ఆగి, సీతను రక్షించడానికి ముందుగా శివుడిని పూజించాలని నిర్ణయించాడు.హనుమంతుడు కైలాసానికి వెళ్లి శివలింగం తెచ్చేందుకు బయలుదేరాడు. కానీ ఆలస్యమవుతాడని భావించిన సీతా దేవి ఇసుకతో ఒక చిన్న లింగాన్ని తయారు చేసింది, అదే రామలింగం.బిరాముడు ఆ లింగాన్ని ప్రతిష్ఠించి శివపూజ చేశాడు, తద్వారా తన పాప పరిహారం జరిగింది.తరువాత హనుమంతుడు తెచ్చిన లింగాన్ని కూడా పక్కన ప్రతిష్ఠించి రామేశ్వరేశ్వరుడు అని పిలిచాడు. దీని వల్ల ఇక్కడ శివుడు రామనాథస్వామి అని ప్రసిద్ధి చెందాడు.ఈ కథ శివభక్తి మరియు విష్ణుభక్తి ఏకతను సూచిస్తుంది. ఎందుకంటే విష్ణువు అవతారమైన రాముడు స్వయంగా శివుడిని పూజించాడు. నిర్మాణ కళా వైభవం రామనాథస్వామి ఆలయం భారతదేశంలోని అత్యద్భుతమైన శిల్పకళా అద్భుతాలలో ఒకటి. ఇది ద్రావిడ శైలిలో నిర్మించబడింది. పొడవైన గోపురాలు, విశాల మండపాలు, కళాత్మక స్తంభాలు దీనికి ప్రధాన గుర్తింపు.

### ముఖ్యమైన విశేషాలు

1. ఆలయానికి ఉన్న తూర్పు గోపురం 126 అడుగుల ఎత్తులో ఉంది.
2. ఆలయంలోని కారిడార్లు మొత్తం పొడవు 1,200 మీటర్లు (సుమారు 3,900 అడుగులు) ఇవి ప్రపంచంలోనే పొడవైన ఆలయ గదులు.
3. వీటిలో 3,000కి పైగా స్తంభాలు ఉన్నాయిబీ వాటిపై సూక్ష్మంగా చెక్కిన దేవతా ప్రతిమలు కనిపిస్తాయి.
4. అంతర్గత మండపాలలోని రాతి శిల్పాలు పాండ్య, చోళ మరియు సెతుపతి రాజుల కాలం నాటి కళాత్మక వైభవాన్ని ప్రతిబింబిస్తాయి.
5. ఆలయ పరిసరాల్లో 22 తీర్థాలు (పవిత్ర జలాశయాలు) ఉన్నాయి. ప్రతి తీర్థం ఒక్కో శరీర, మనసు శుద్ధికి ప్రతీక.

### నిర్మాణ చరిత్రలో కీలక రాజులు:

పాండ్యులు మొదట ఆలయాన్ని నిర్మించారు.సేతుపతి రాజులు (17–18వ శతాబ్దం) దీన్ని విస్తరించి ప్రస్తుత రూపంలోకి తెచ్చారు.ముత్తురామలింగ సెతుపతి కాలంలో పొడవైన కారిడార్ నిర్మాణం పూర్తయ్యింది.చారిత్రక నేపథ్యం ఇస్త్రీ రామనాథస్వామి ఆలయ చరిత్ర ప్రాచీనకాలం నుండి మధ్యయుగం వరకు విస్తరించింది.

### ముఖ్యమైన చారిత్రక దశలు

1. సంగం యుగం (ఇ.సా.పూ. 2వ శతాబ్దం): రామేశ్వరం ఒక తీర్థయాత్రా స్థలం అని పాటుపట్టిన తమిళ గ్రంథాలు చెబుతాయి.
2. పాండ్య వంశం (12వ శతాబ్దం): ఆలయానికి పునాది వేసి రాతి మండపాలు నిర్మించారు.
3. చోళులు మరియు జాఫ్నా రాజులు (13–15వ శతాబ్దం): మరమ్మతులు, విస్తరణలు చేశారు.
4. సేతుపతి రాజులు (16–18వ శతాబ్దం): వారు ఆలయ పునరుద్ధరణలో ప్రధాన పాత్ర పోషించారు. పొడవైన కారిడార్‌లు, గోపురాలు ఈ కాలంలో నిర్మించబడ్డాయి. 5. బ్రిటిష్ కాలం (19వ శతాబ్దం): ఈ కాలంలో ఆలయ పరిపాలన ధార్మిక ఎండౌమెంట్ల ఆధీనంలోకి వచ్చింది.

ప్రస్తుతం ఆలయ నిర్వహణ తమిళనాడు ప్రభుత్వంలోని హిందూ రిలీజియస్ అండ్ చారిటబుల్ ఎండౌమెంట్స్ విభాగంచే నిర్వహించబడుతోంది.రామేశ్వరం ఆలయం ఈరోజు కూడా భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతిలో అత్యున్నత స్థానంలో ఉంది.

### ధార్మిక ప్రాముఖ్యత

ఇది భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలలో ఒకటి.అలాగే చార్ధామ్ యాత్రలో భాగంగా ు బద్రీనాథ్, ద్వారక, జగన్నాథ్ పూరీ, మరియు రామేశ్వరం చివరి దక్షిణ పుణ్యక్షేత్రంగా గుర్తింపు.హిందూ సంప్రదాయంలో "ఉత్తరం బద్రీనాథం, దక్షిణం రామేశ్వరం" అని అంటారు.



### యాత్రా వైభవం:

ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు రామలింగం మరియు విశ్వలింగాన్ని దర్శించడానికి వస్తారు.

భక్తులు ముందు 22 తీర్థాల్లో స్నానం చేసి, తరువాత దేవుని దర్శనం చేసుకుంటారు.

ప్రత్యేకించి శ్రావణ మాసం, మహాశివరాత్రి, మరియు కార్తీక మాసాల్లో ఇక్కడ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి.

### ఆధునిక సంరక్షణ

యునెస్కో మరియు భారత పురావస్తు శాఖ ఈ ఆలయాన్ని ప్రాచీన వారసత్వ స్థలంగా గుర్తించింది.ప్రభుత్వం ఆలయ పరిసరాల్లో పర్యాటక సదుపాయాలు, రోడ్లు, గైడ్ సెంటర్లు ఏర్పాటు చేసింది.

ముగింపు రామనాథస్వామి ఆలయం కేవలం ఒక ఆధ్యాత్మిక కేంద్రం కాదు. అది భారతీయ చరిత్ర, కళ, భక్తి మరియు సంస్కృతికి సజీవ చిహ్నం.శ్రీరాముడు ప్రతిష్ఠించిన శివలింగం ఈరోజు కూడా లక్షలాది భక్తులకు

ధర్మం, క్షమ, మరియు సమాధానానికి ప్రేరణగా నిలుస్తోంది.

సర్వే జనాః సుఖినో భవంతు

సేకరణ : పాణ్యం నాగార్జు

## బస్తీలల్లో వరద ముప్పు తీవ్రంగా పెరగడంతో స్థానిక ప్రజలు పడుతున్న సమస్యల పరిష్కారానికి గొంతు విప్పిన బిజెపి నాయకులు





**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ప్రతినిధి**

జవహర్ నగర్ నా గుండె కాయ అన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,మున్సిపల్ కమిషనర్ కూడా అటూ వైపు చూడకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు జవహర్ నగర్ ఈ మధ్య రెండు తెలుగు రాష్ట్రాలల్లో కురిసిన బారీ వర్షాలు,తుపాన్ ల కారణంగా జయశంకర్ నగర్,కె.సి.ఆర్ నగర్,న్యూ దేవేందర్ నగర్ వంటి బస్తీలలో వరద ముప్పు తీవ్రంగా పెరగడంతో స్థానిక ప్రజలు పడుతున్న సమస్యల పరిష్కారంపై నడుం బిగించిన బిజెపి నాయకులు.

ఈ ప్రాంతాలలోని రోడ్లు ఇప్పుడు చెరువులు,వాగులను తలపిస్తున్నాయి.రోడ్ల పై పెద్ద పెద్ద కయ్యలు కోసుకుపోవడంతో వాహనాల రాకపోకలు ఆగిపోయాయి,పిల్లలు,వృద్ధులు నడవటానికి అనేక ఇబ్బందులకు గురౌతున్నారు.డెంటల్ కాలేజ్,రాజీవ్ గాంధీ నగర్,గబ్బిలాల పేట నుండి వచ్చే మురుగునీరు డ్రైనేజి వర్షపు నీటితో కలసి రోడ్ల మీదుగా ప్రవహిస్తూ ఈ ప్రాంతాలను కలుషితం చేస్తోంది.ఈ కారణంగా మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో పాటు చర్మ వ్యాదులు,థైరాయిడ్,శ్వాస కోశ వ్యాధులతో స్థానిక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. కూలీనాలీ చేసుకుని బతుకీడ్చే నిరుపేదలు వారి ఆదాయంలో సగానికి పైగా రోగాలకే ఖర్చు చేస్తూ అర్ధాకలితో అలమటిస్తున్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న మల్లారెడ్డి గాని,రెండేండ్ల ఇందిరమ్మ పాలనలో అధికార పార్టీ నాయకులు గాని ఈ కాలనీల లోని ఏ ఒక్క సమస్యను గూడా పరిష్కరించకపోవడం పాలనా వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం. ఇంత జరుగుతున్న ఈ ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే గాని,అధికార పార్టీకి సంబంధించిన నాయకులు గాని,మున్సిపల్ కమిషనర్ గాని పరిశీలించకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వందలాది కుటుంబాలు మురికినీటి మధ్య జీవనాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రజలు అత్యవసర ప్రాధాన్యతతో డ్రైనేజ్ శుభ్రపరచడం,త్రాగునీటి పరీక్షలు చేయించడం,తాత్కాలిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని,గబ్బిలాల పేట,శాంతి నగర్,గిరి ప్రసాద్ నగర్,నందుమురి నగర్, కేసీఆర్ నగర్,జయ శంకర్ నగర్,కార్మిక నగర్,తదితర మురికి వాడల్లోని వీధుల్లో భూగర్భ డ్రైనేజీలు,సిమెంట్ రోడ్లు,వేయాలని వరద నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ తూర్పు శాఖ బీజేపీ అధ్యక్షులు కర్లపూడి జోగారావు,రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి,సీనియర్ నాయకులు గిరి కత్తుల,వెంకన్న,జర్నలిస్ట్ శంకరాచారి,బాలు నాయక్,శ్రీధర్,మహేందర్,వంశీ తో పాటు కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు.

# హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**- పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదన్న కేటీఆర్**
**- పెద్దలకో న్యాయం పేదోళ్లకో న్యాయమని ఆరోపణ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ప్రతినిధి**



పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకో న్యాయం, పెద్దోళ్లకో న్యాయమనే రీతిలో పనిచేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. హైడ్రా చర్యలపై ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి.. కానీ కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలే కనిపిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని మాజీ మంత్రి చెప్పారు.పేదల పైనే హైడ్రా ప్రతాపం..ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి బీఆర్ఎస్ అధికారంలోకి రాగాన

# ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు ఏలే మల్లికార్జున్



మేకార్తి దినపత్రిక నవంబర్ 02

జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు, నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ తాండ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు ధరావత్ విటల్ కి సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) చెక్కును, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో అందజేశారు.ప్రజల కష్టాలు, అవసరాలు గుర్తించి ప్రభుత్వ సహాయం అందించే విషయంలో ఎల్లప్పుడూ ముందుండే మల్లికార్జున్ ప్రజలకు చేరువగా ఉంటూ ప్రతి సమస్యను తనదైన శైలిలో పరిష్కరిస్తున్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడం నా ధ్యేయం ప్రతి లబ్ధిదారుడి ముఖంలో చిరునవ్వు చూడడమే నాకు ఆనందం" అని మల్లికార్జున్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డి.వై.ఎఫ్.ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**డి వై ఎఫ్ ఐ హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ) 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని సుందరయ్య పార్క్ వద్ద మాజీ నాయకులు సైదులు జెండా ఆవిష్కరణ చేశారు**

మేకార్తి దినపత్రిక నవంబర్ 02 హైదరాబాద్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్య ల పై డి వై ఎఫ్ ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.విద్యా, ఉపాధి కోసం పోరాడే ఏకైక సంఘం డి వై ఎఫ్ ఐ అని అన్నారు.యువతీ, యువకులు డి.వై.ఎఫ్.ఐ లో చేరాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్ ఆశయాలతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఏర్పడి నేటికి 46 సంవత్సరాలు గడుస్తున్నదని, ఎందరో అమరుల త్యాగమే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పతాకమే నిలువెత్తు గర్వంగా ఎగురుతున్నదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య అని రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్ ఎల్ మూర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం అయ్యాయని దుయ్యబట్టారు. అలాగే బీజేపీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆ విషయమే మర్చిపోయింది



అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేస్తానని చెయ్యడం లేదన్నారు. ఇటువంటి ప్రజలను మోసం చేసి, అభివృద్ధి లేని చోట మసిపూసి మారేడుకాయ లాగ అభివృద్ధిని చూపించే ప్రయత్నాన్ని నిశ్శబ్దంగా గమనిస్తున్నారని, ఈ బూర్జువా రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో తప్ప మరో సందర్భంలో ప్రజలను గుర్తించరని, ఇలాంటి వాళ్ళకి ఎన్నికల సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావీద్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి, లెనిన్, జిల్లా నాయకులు రాజయ్య,దేవేందర్,బాను కిరణ్, అర్జున్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎస్ఆర్(డటన్స్) విద్యార్థుల ఎంపిక

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



నగరంలోని ఎస్ఆర్ (డటన్స్) పాఠశాల విద్యార్థులు ఆభిరామ్, కౌశిక్, ఆనాస్ ఈ నెల 1, 2 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరగనున్న 10వ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరాధరెడ్డి వారిని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జ్ కవితారెడ్డి, ప్రధానోపాధ్యాయులు హరిక, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, పిఈటిలు సదానందం, రాకేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# అందరి చూపు బీఆర్ఎస్ వైపే

**– జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ జోష్**
**– పార్టీలోకి ఊపందుకున్న చేరికలు.**
**– జూబ్లీహిల్స్ ఎన్నికతోనే కాంగ్రెస్ అరాచక పాలనకు అంతం!**
**– మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..ఈ చేరికలతో బీఆర్ఎస్ రాబోతున్నట్లు ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తోంది.**






మేకార్తి దినపత్రిక నవంబర్ 02 హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత నవతా రెడ్డి.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్.రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ భ్రష్టుపట్టించిందని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేసిన రేవంత్ సర్కార్.. పథకాలన్నింటినీ బంద్ చేసిందని ఫైరయ్యారు. మహిళలకు రూ.4 వేలు, యువతులకు రూ. 2500, స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి ఏడు వందల రోజులైనా ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా తులం బంగారం ఇస్తామని చెప్పి.. ఇప్పుడు మెడలో చైన్ కూడా లాగేస్తోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు కేటీఆర్. ఇప్పుడు వరుసగా జరుగుతున్న చేరికల కార్యక్రమంతో.. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు. మరో 500 రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకొని రాష్ట్రాన్ని బాగుచేసుకుందామని చెప్పారు.ఇక.. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు కేటీఆర్. బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగిన మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గోపినాథ్‌ను తలుచుకొని మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే.. దాన్ని కూడా డ్రామా అంటూ కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డ ఆయన.. అలాంటి కాంగ్రెస్‌కు మహిళలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు కేటీఆర్.

# పి.యం. సూర్యఘర్ ముఫ్తీ బిజి యోజన..

**– మోడల్ సోలార్ విలేజ్ పథకం**

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



మోడల్ సోలార్ గ్రామం ఎంపిక కోసం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఏర్పడింది .ఈ పథకం ద్వారా దేశంలోని ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుందని, మార్గదర్శకాల ప్రకారం, ఒక గ్రామం ఎంపికకు అర్హత పొందాలంటే 5000 కంటే ఎక్కువ జనాభా కలిగి ఉండాలన్నారు (తాజా జనాభా లెక్కల ప్రకారం). ఈ నిబంధనల మేరకు, కామారెడ్డి జిల్లాలోని ఎంపికకు 18 అర్హతగల గ్రామాలు పోటీకి అర్హత పొందాయి.పోటీ కాలం ముగిసిన అనంతరం అన్ని గ్రామాలలో అత్యధిక సోలార్ వ్యవస్థ శక్తి కలిగిన గ్రామం జిల్లాకు మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక అవుతుంది. పోటీ కాలం పూర్తయిన తర్వాత సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద మోడల్ సోలార్ విలేజ్ కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్ గ్రామం ఎంపికైనట్లు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.

# లోకల్ బాడి అదనపు కలెక్టర్ (ఏ.సి.ఎల్.బి.) ఇంచార్జి గా మదన్ మోహన్..

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



జిల్లా రెవెన్యూ అధికారి గా విధులు నిర్వహిస్తున్న మదన్ మోహన్ కు ఇంచార్జి లోకల్ బాడి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ .ఈ సందర్భంగా మదన్ మోహన్ అదనపు కలెక్టర్ లోకక్ బాడి బాధ్యతలను శనివారం స్వీకరించినందున జిల్లా కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్ల కు తావులేకుండా వంద శాతం పనులు జరగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.

# ఇటీవలే అధిక వర్షాల నేపథ్యంలో ఉద్యాన పంటలలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు జిల్లా కలెక్టర్..

**ప్రస్తుతం జిల్లాలో చోటు చేసుకుంటున్న అధిక వర్షాల కారణంగా పంటల నష్టం నివారించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు ు కూరగాయలు, పూల పంటలు, మామిడి, అరటి, పనస, చింత, మిరప, టమోటా వంటి పంటల రైతులు ఈ క్రింది సూచనలను పాటించాలన్నారు.**



మేకార్తి దినపత్రిక నవంబర్ 02

–సాధారణ సూచనలు:


1. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే కాలువలు ఏర్పరచి నీరు వెలుపలికి వెళ్లేలా చూడాలి. 2. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాల్లో తాత్కాలిక డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలి. 3. వర్షం తగ్గిన తర్వాత తడి నేలపై యంత్రసామగ్రిని ఉపయోగించడం నివారించాలి. 4. ఆకులు తడిగా ఉన్నప్పుడు ఎరువులు లేదా పురుగుమందులు పిచికారీ చేయరాదు. 5. – పంటల వారీ సూచనలు:అరటి పంట: మొక్కలు వాలిపోకుండా మద్దతులు (స్టాకింగ్) ఇవ్వాలి. నీరు నిల్వ ఉండకుండా చూడాలి.మామిడి పంట: వర్షం ఆగిన వెంటనే పండ్ల కుళ్లును నివారించేందుకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (3 గ్రా/లీ) పిచికారీ చేయాలి.టమోటా, మిరప, వంకాయ: నీరు నిల్వ ఉండకపోవాలి. ఫంగల్ వ్యాధులు కనిపిస్తే మాన్కోజెబ్ లేదా కాపర్ ఆధారిత మందులు పిచికారీ చేయాలి.పూల పంటలు: పువ్వులు కుళ్లకుండా నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి.కొబ్బరి, పపయ: గాలి వేగం ఎక్కువగా ఉన్నప్పుడు మొక్కల చుట్టూ నేల దృఢంగా చేయాలి, వాలకుండా చూడాలి–అత్యవసర సూచనలు పంట నష్టాన్ని గమనించిన రైతులు వెంటనే స్థానిక వ్యవసాయ అధికారి / ఉద్యాన శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.వర్షాల తరువాత పంటలు పునరుద్ధరణకు సంబంధించిన సూచనలు జిల్లా ఉద్యాన శాఖ ద్వారా అందించబడతాయి. రైతులు పంటలను రక్షించుకోవటానికి శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, సహజ విపత్తు వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.కూరగాయలు: టమాట, వంకాయ, ఉల్లి, మిరప, బెండ, తీగ జాతి కూరగాయలలో తీసుకోవలసిన చర్యలు పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలి పంట మీద 13–0–45 ఏ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి మొక్కలకు మట్టిని ఎగదోయాలి, నిటారుగా పెరిగే మొక్కలకు ఊతమివ్వాలి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు యూరియా ద్రావణం ఏ 10 గ్రా / లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి,

45

# అందరికి నమస్కారం నా పేరు మాధవి, మాది రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్

మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ముస్తాబాద్

నా కొడుకు విగ్నేష్ కి 3 సంవత్సరాల అప్పుడు లివర్ ఆపరేషన్ అయింది ఇప్పుడు మరొకసారి మంగళవారం లివర్ ఆపరేషన్ ఉంది . మా వద్ద డబ్బులు లేవు దయచేసి డాక్టర్స్ 3 లక్షలు 4 లక్షలు ఖర్చు అవుతాయి అని చెప్పారు మీకు తోచిన సహాయం చేసి నా కొడుకు ప్రాణాలు కాపాడగలరు నా Phonepay నంబర్ 9133934308



# చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడుగా కంది నారాయణ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

చెన్నారావుపేట మండల పార్టీ కార్యాలయం పై అంతస్తు భవనములో గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం సమావేశం జరిగింది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు అధ్యక్షుడుగా కంది నారాయణరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు చెన్నారావుపేట గ్రామ అధ్యక్షులుగాలి కంది నారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాపై నమ్మకంతో అవకాశాన్ని ఇచ్చిన మండల నాయకులకి గ్రామ కాంగ్రెస్ నాయకులకి కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి కిసాన్ సెల్



మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాజీ గ్రామ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షుడు చంద్ర మౌళి సమ్మి రెడ్డి గోపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించండి..

-సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

-ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకుడు సామినేని రామారావు ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-సిపిఎం కామారెడ్డి జిల్లా



కమిటీ డిమాండ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాల తో ప్రజా ఉద్యమాలను ఆపలేరనీ ఖమ్మం జిల్లా లో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య ఘటన అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. కార్యాలయంలో వారి మృతి కి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సమావేశంలో మాట్లాడారు. అనేక ప్రజా ఉద్యమాలకు రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించిన రామారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామాల్లో నిన్న తెల్లవారుజామున కాంగ్రెస్ మూకల కిరాయి గుండాలు అత్యంత కిరాతకంగా చంపారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా పార్టీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కెరీర్ అవగాహన

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కెరీర్ అవగాహన, సానుకూల దృక్పథం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ దేవరాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రధాన అతిథిగా హాజరైన న్యాయవాది, కళాశాల పూర్వ విద్యార్థి కడగండ్ల తిరుపతి విద్యార్థులకు స్ఫూర్తిదాయక ప్రసంగం అందించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, క్రమశిక్షణ, పట్టుదల, కృషి విజయానికి మంత్రాలని పేర్కొన్నారు. "విజయం ఒక్కరోజులో రాదుబీ నిరంతర శ్రమ, నిబద్ధతతోనే సాధ్యమవుతుంది. అపజయాలను భయపడకుండా ప్రతి సారి కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి" అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. తిరుపతి తన అనుభవాలను పంచుకుంటూ, ఈ కళాశాలే తనకు జీవిత పునాది వేసిందని, ఇక్కడ నేర్చుకున్న విలువలు తన వృత్తి జీవితంలో దిశానిర్దేశం చేశాయని చెప్పారు. ప్రిన్సిపాల్ దేవరాజం విద్యార్థులకు సమయపాలన, క్రమశిక్షణ ప్రాముఖ్యతను వివరించారు. "సమయం విలువైనది అనిబీ దానిని సద్వినియోగం చేసుకునే వారు జీవితంలో ఎప్పుడూ వెనుకబడరు. ప్రతి విద్యార్థి లక్ష్యపూర్వక దృక్పథం కలిగి ఉండాలి" అని సూచించారు.



విద్యార్థులు సమాజంలో జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆశలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు.

# 18 రాష్ట్రాల్లో ఎస్సీగా తెలంగాణలో మాత్రం బీసీగా ఎందుకు..?

- ఒకే వృత్తి దోబీలకు దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించాలి పాలడుగుల సురేందర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో ఎస్సీగా కొనసాగుతున్న రజకులు (దోబీలు) తెలంగాణలో మాత్రం బీసీగా వర్గీకరించబడటం అన్యాయమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ముఖ్య సలహాదారు పాలడుగుల సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేందర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఐలోని అభిషేక్ అధ్యక్షత వహించారు. సురేందర్ మాట్లాడుతూ, ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే కులం, ఒకే వృత్తి అయితే ఒకే రిజర్వేషన్ ఉండాలి. దోబీలకు దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ దోబీల స్థితిగతులను గమనించి 56/1984 ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీగా గుర్తించినా, 11 రాష్ట్రాలు ఆ జాబితాలో చేరకపోవడం వల్ల నేటికీ రజకులపై అన్యాయం జరుగుతోందని



తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక మాట్లాడుతూ. తెలంగాణలో రజకులపై ఇంకా సామాజిక వివక్షలు, హత్యాచారాలు, దూషణలు జరుగుతున్నాయి. పుట్టుక నుంచి చావు వరకు అంటరాని పనులు చేసే ఏకైక వృత్తిజీవులు రజకులే. కాబట్టి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తన మాట నిలబెట్టుకొని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రచయిత చట్ల వెంకన్న, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గువ్వల అనీల్ రాజ్, ఐనవోలు మండల అధ్యక్షుడు చాగంటి హన్మయ్య, మాదరపు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని బిజెపి ఇల్లంతకుంట మండల శాఖ డిమాండ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

మొంథా తుఫాన్ కారణంగా అకాల వర్షాలు కురవడంతో ఇల్లంతకుంట మండలంలోని రైతులు భారీగా నష్టపోయారని. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని. బిజెపి ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ గారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ వరి ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో



వడ్లు ఎండబెట్టడానికి ఖళీ స్థలాలు కూడా లేవని అన్నారు. తడిసిన ధాన్యాన్ని తేమ శాతం కారణంగా తిరస్కరించకుండా రైతులకు నష్టం రాకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పత్తి మొక్కజొన్న ?? పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. అదేవిధంగా నల్ల వడ్ల ధాన్యాన్ని ఎలాంటి ఆకాంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు మామిడి హరీష్, మండల నాయకులు ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచులు కాసం శ్రీనివాస్ రెడ్డి , చింతల తిరుపతిరెడ్డి, నాయకులు పినికాశి అనిల్ బూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి, పయ్యావుల బాలయ్య, కూనబోని పరశురాములు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన స్థానిక ఎమ్మెల్యే.

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరసంఘం మండలం ఎదుకలపల్లి గ్రామంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్



మాజీ చైర్మన్ శివకుమార్ ప్రారంబించారు. సోయా కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ. 5328/- రైతులు బయట మార్కెట్లో దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని సూచించారు ప్రభుత్వ మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని, ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్ లు ,మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గుడా డివిజన్‌లో ఇంటింటా ప్రచారం

- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్ గుడా డివిజన్‌లోని 253,254,255,256,257, 258 బూత్ లో నిర్వహించిన ఇంటింటా ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే వీర్లపల్లీ శంకర్, బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి.శ్రీకాంత్ గౌడ్,సిని నటుడు సుమన్ పాల్గొన్నారు. ఈ



సందర్భంగా నేతలు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,యువ నాయకుడు,ప్రజా సంకల్పంతో నిండిన నవీన్ యాదవ్ గారిని గెలిపించడం అత్యంత కీలకమనితెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక నాయకులు,మహిళలు,యువత మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారి కరకమలములచే ప్రతిష్ఠ

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



గావింపబడిన శ్రీ సప్త సంతాన నాగేశ్వర స్వామి విగ్రహానికి అందరూ ప్రతిరోజూ %ష్ట్రఎ% పూజలు చేసుకుంటూ విశేషంగా ఆశ్లేష నక్షత్రం రోజు విశిష్ట పూజలు నిర్వహించాలని 27 సార్లు సప్తసంతాన నాగేశ్వర స్వామియైనమః జపము ఇంటివద్ద చేసుకొని ఈ స్వామికి 9 సార్లు ప్రదక్షిణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా శ్రీ తోపాజి అనంత కిషన్ దంపతులు ప్రతిరోజూ పూజలు చేస్తూ.. శ్రీ మడేల్ మహరాజ్ పూజలు కూడా చేస్తూ.. విద్యాపీఠం ప్రతినిధిగా ఇక్కడ పూజ గావించడానికి శ్రీ మాధవానంద స్వామి ఆదేశించారు.

# ప్రచారంలో భాగంగా జోష్ పెంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మేకార్తి దినపత్రిక నవంబర్ 02 హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ప్రచారంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది

# 100 ఏళ్లు.. అవ్వకు పుట్టినరోజు శుభాకాంక్షలు

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



సంగారెడ్డి జిల్లా కంగ్జికి చెందిన గాదే పారమ్మ తన వందో పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం రాత్రి కుటుం hbబ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకుంది. కొడుకులు, కోడళ్లు, మనవళ్లు, ముని మనవళ్లతో కలిసి వేడుకలు చేసుకున్నారు. ప్రస్తుతం గ్రామంలో పారమ్మే అత్యధిక వయస్సు మహిళ. తల్లిదండ్రులను విస్మరిస్తున్న ఈ రోజుల్లో కుటుంబం సభ్యులంతా కలిసి ఆమెకు వందేళ్ల వేడుకలు నిర్వహించి ఆదర్శంగా నిలిచారని స్థానికులు అభినందించారు.

# సంగారెడ్డి జిల్లా.అనుమతులు లేని కళాశాలలపై కఠిన చర్య లు

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



సంగారెడ్డి జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలను నిర్వహిగ్స్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. అనుమతులు లేని కళాశాలల్లో చేరి మోసపోవద్దని, కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలలోనే ప్రవేశాలు పొందాలని విద్యార్థులకు సూచించారు.

# జూబ్లీహిల్స్ నియోజక వర్గం . ఎర్రగడ్డ

**– ఎన్నికల ప్రచార భాగంలో మంత్రి దామోదర రాజనర్సింహ.**

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు గా ఎర్రగడ్డ డివిజన్ లోని సు ల్తాన్ నగర్ , నటరాజ్ నగర్ , బి. శంకర్ లాల్ నగర్ , నేతాజీ నగర్ ప్రాంతాల లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు . ఈ ప్రచారం లో ఎమ్మెల్యే లు డా రాజేష్ రెడ్డి, మేఘా రెడ్డి , %ఎశ్రీఎ% దండే విట్టల్ , స్థానిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు .

## శేఖపూర్ లో వీధి కుక్కల బెడద: పిల్లల భద్రతపై ఆందోళన

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం శేఖపూర్ గ్రామంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరగడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి, బయట ఆడుకోవడానికి భయపడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేఖపూర్ గ్రామస్తులు శనివారం సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ సాధించేవరకు దేశవ్యాప్త పోరాటం

**– బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు**

మేకార్తి దినపత్రిక నవంబర్ 02 ప్రతినిధి

చట్టసభల్లో బిసి రిజర్వేషన్ లు సాధించేవరకు దేశవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. ఆదివారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ విద్యార్థి యువజన జేఏసీ చైర్మన్ అనంత రామ్మూర్తి గౌడ్, ఎంబీసీ విద్యార్థి యువజన జేఏసీ చైర్మన్ బడే సాహెబ్, ఆధ్వర్యంలోకామారెడ్డి డిక్లరేషన్ అమలు చేశాకే... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ కుల సంఘాల జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విజయ ఆర్ నారగోని, జేఏసీ కన్వీనర్ లు రాజారామ్ యాదవ్, బోళ్ల కరుణాకర్ ముదిరాజ్, మేకపోతుల నరేందర్ గౌడ్, ,రాచాల యుగంధర్ గౌడ్, గుజ్జసత్యం, అల్లంపల్లి రామకోటిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో రాష్ట్రాన్ని మరో నేపాల్ లాగా మారుస్తామని హెచ్చరించారు.42 శాతం రిజర్వేషన్లు సాధించాక అంతటితో ఆగేది లేదని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి బీసీలకుకులగనన,చట్టసభల్లో రిజర్వేషన్లు తదితర అంశాలను కూడా దేశవ్యాప్త ఉద్యమంగా తీసుకెళ్లి సాధించేవరకు పోరాటం ఆగదని సూచించారు.త్వరలో అన్ని విద్యార్థి యోజన ఉద్యోగ ప్రసంగాలను కలుపుకొని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో బీసీల యుద్ధభేరి నిర్వహిస్తామని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా ఎన్నికలకు పోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు ఆయిల్ వెంకన్న గౌడ్ పద్మశాలి సంఘం నరేందర్ కార్మిక విభాగం మణికంఠ న్యాయవాదుల విభాగం శ్రీధర్ జాగృతి బిసి విభాగం ఎల్బీనగర్ రామకోటి మహిళా నాయకురాలు లక్ష్మి లతా లతా సింగ్ మంజుల మరియు ఓయూజేసీ నాయకుడు డాక్టర్ సాంబశివ గౌడ్ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాజేందర, రాజ్ కుమార్, పులుసు జీవన్ అనంతుల అజయ్ పులుసు కిరణ్ రేఖ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీదేవి ఆశీస్సులతో లోక కల్యాణం జరగాలి : ఎమ్మెల్యే మణిక్ రావు

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

జహీరాబాద్: లక్ష్మీ దేవి ఆశీస్సులతో లోక కల్యాణం జరగాలని, అమ్మవారి ఆశీస్సులతో రైతులందరు పడి పంటలతో కళకళలాడలని, వ్యాపార వర్గాలు మంచి వ్యాపారాలు జరిగి లాభాల బాట పట్టాలని ఎమ్మెల్యే మణిక్ రావు ఆకాంక్షించారు. శుక్రవారం నాడు



రాత్రి సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిది పట్టణంలోని జెకె కన్స్ ట్రాక్షన్ అధినేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మ దేశెట్టి పాటిల్ వ్యక్తిగత కార్యాలయంలో జరిగిన లక్ష్మీపూజ కార్యక్రమనికి స్థానిక శాసనసభ సభ్యులు కొనింటి మణిక్ రావు, ఉమ్మడి మెదక్ డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ లు హాజరయ్యారు. పూజ కార్యక్రమం ప్రముఖ పురోహితులు నరేష్ స్వామి నిర్వహించారు. లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేశెట్టి పాటిల్ మాట్లాడుతూ తన భక్తులను సందర్శించి, వారికి అదృష్టన్ని, ఆశీస్సులను ప్రసాదిస్తుందని భక్తులు నమ్ముతారు. దేవతను స్వాగతించడానికి, భక్తులు తమ ఇళ్లను శుభ్రం చేసి, అలంకరణలు మరియు దీపాలతో అలంకరిస్తారు. దేవత తన సందర్శన సమయంలో ఎంత సంతోషంగా ఉంటుందో, ఆమె కుటుంబానికి ఆరోగ్యం మరియు సంపదను అంతగా ఆశీర్వదిస్తుందని భక్తులు నమ్ముతారు.

# నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజ్, ఫసల్వాడి,

మేకార్తి దినపత్రిక నవంబర్ 02

"నశా ముక్త్ భాగ్రత్ అభియాన్" అవగాహన కార్యక్రమం ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజ్, ఫసల్వాడి, సంగారెడ్డిలో విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ఉద్దేశ్యం యువత, మెడికల్ విద్యార్థులు, మరియు ఇంటర్న్ డాక్టర్లకు మత్తు పదార్థాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలు, అలాగే మత్తు రహిత సమాజ నిర్మాణం యొక్క ప్రాధాన్యతను వివరించారు ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా ఉన్నతాధికారులు చంద్రశేఖర్, ఐఏఎస్, అదనపు కలెక్టర్, రఘునందన్ రావు, అదనపు పోలీస్ సూపరింటెండెంట్, లలిత కుమారి, జిల్లా సంక్షేమాధికారి,డా. శాంత్‌కుమార్ ఆర్. నిలుగ్జి, ప్రిన్సిపాల్, ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజ్,మరియు డా. జి.ఎస్.ఎన్. మూర్తి, సీఈఓ, ఎంఎన్ఆర్ హాస్పిటల్ పాల్గొన్నారు.తన ప్రసంగంలో శ్రీ చంద్రశేఖర్, ఐఏఎస్, యువత ముఖ్యంగా వైద్య వృత్తి నిపుణులు తమ కుటుంబం, వృత్తి, సమాజం పట్ల బాధ్యతగా ఉండి దేశం మత్తు పదార్థాల వ్యతిరేక పోరాటంలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. "నశా ముక్త్ భారత్" కార్యక్రమంలో విద్యార్థులు మార్పు దూతలుగా వ్యవహరించాలన్నారు.అదనపు పోలీస్ సూపరింటెండెంట్ రఘునందన్ రావు మత్తు పదార్థాల దుర్వినియోగానికి సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరించి, వాటికి సంబంధించిన శిక్షలు మరియు జరిమానాలను వివరించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ చట్టాన్ని గౌరవించి జాగ్రత్తగా ఉండాలని




సూచించారు.జిల్లా సంక్షేమాధికారి లలిత కుమారి, వైద్య విద్యార్థులు మరియు ఆరోగ్య నిపుణులు డీ–అడిక్షన్ (వ్యసన విముక్తి) మరియు రిహాబిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తమ సమాజాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు, తద్వారా మత్తు రహిత భారత దేశం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.ప్రిన్సిపాల్ డా. శాంత్‌కుమార్ మరియు డా. జి.ఎస్.ఎన్. మూర్తి గారు యువత సంక్షేమం మరియు సామాజిక బాధ్యతను ప్రోత్సహించే ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంఎన్ఆర్ సంస్థ అంకితభావంతో సహకరించనుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన గుర్రం వెంకట దాసు అతని భార్య సంపూర్ణ (45) శనివారం ఉదయం రావికంపాడు నుంచి ద్విచక్ర వాహనం పై బయలుదేరారు ఈ క్రమంలో వీ యమ్ బంజర మీదుగా ఆంధ్ర లోని జీలుగుమిల్లి వెళుతుండగా పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం వద్ద వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో సంపూర్ణ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు ఈ ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఈరోజు హుస్నాబాద్ మండలం మడద గ్రామంలో రైతుల పంట పొలాలను బిఎస్పి పార్టీ పక్షాన పరిశీలించడం జరిగింది.

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



మడద గ్రామంలో ఉప్పుల లక్ష్మి, పత్తి రాజు, రాగుల సత్యం తదితర రైతుల పంటలు నేలకొరిగిన వరి పైరును పరిశీలించడం జరిగింది. ఇట్టి కోతకచ్చిన వరి కోయలేని పరిస్థితుల్లో మొలకలు వచ్చే పరిస్థితి కనబడుతుంది. ఇంకా నీటి ప్రవాహం తగ్గని పరిస్థితి. పంట తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి వరి,మొక్కజొన్న, పత్తి 50వేల రూపాయలు తక్షణ పరిహారం చెల్లించాలని బిఎస్పీ పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. అదేవిధంగా వరి విత్తనాలు, మొక్కజొన్న విత్తనాలు ఎరువులు తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఇవ్వవలసిందిగా పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు వెంకటేష్, ఎలగందుల శంకర్, జేరి పోతుల రవీందర్ నియోజకవర్గ అధ్యక్షులు వెలుపల రాజు, పార్టీ నాయకులు బోయిన బాబు, హనుమంతు, దుండ్ర రాంబాబు, రైతులు ఉన్నారు.

# '100% శాతం హాజరు నమోదు చేయాలి'

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



పుల్కల్లోని మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ శంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల హాజరును డీఎస్ఈ ఎస్ఆర్ఎస్లో 100% నమోదు అయ్యే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.

# పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించాలి

**– మండల విద్యాధికారి యన్. శంకర్ .**

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



సదాశివపేట మండలంలోని ఎంపీపీఎస్ ఆత్మకూరు పాఠశాలను మండల విద్యాధికారి ఎన్ శంకర్ గారు ఆకస్మికంగా తనివి చేయడం జరిగింది.. మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రుచికరమైన మరియు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనంను తయారు చేయాలని, మధ్యాహ్న భోజనం అందించే కార్మికులు శు భ్రతతో ఉండాలని.స్కూలు ఆవరణం పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని అదేవిధంగా స్కూలు ఆవరణలో ఎలాంటి మొరికి గుంటలు నీటి గుంటలు ఉండకుండా శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని హెచ్ఎం గారికి పాఠశాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది.

పాఠశాలలోని విద్యార్థులకు పఠన సామర్థ్యాన్ని పరీక్షించడం జరిగింది.

# సంగారెడ్డి జిల్లా'మంజీరా డ్యాము మరమ్మతులు చేపట్టాలి'

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



మంజీరా డ్యాము వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 29 టీఎంసీలు కాగా 17 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంచుతున్నారని చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల 240 పై టీఎంసీల నీరు వృథాగా పోయిందని పేర్కొన్నారు. ప్రాజెక్టు కింద నలభై వేల ఎకరాలు సాగు కాలేదని ఆరోపించారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మేకార్తి దినపత్రిక నవంబర్ 02



పుల్కల్ మండలంలో ముదిమాణిక్యం గ్రామానికి చెందిన శేర్ల శ్రీశైలంకు మంజూరైన రూ.21,500 సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్సీ అంజిరెడ్డి అందజేశారు. బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరితో కలిసి శనివారం లబ్ధిదారుడికి అందజేశారు. సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించడంతో వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఎమ్మెల్సీ తెలిపారు.

# 'మిరాయ్' మూవీ రివ్యూ




**నటీనటులు: తేజ సజ్జ- మంచు మనోజ్- రితిక నాయక్- శ్రియ సరన్- జగపతిబాబు- జయరాం- గెటప్ శీను- వెంకటేష్ మహా- కిషోర్ తిరుమల- తంజా కెల్లర్- పవన్ చోప్రా-రాజ్ జుట్షి తదితరులు**

**సంగీతం: హరి గౌర**

**మాటలు: మణిబాబు కరణం**

**స్క్రీన్ ప్లే: కార్తీక్ ఘట్టమనేని- మణిబాబు కరణం**

**నిర్మాత: టి.జి.విశ్వప్రసాద్**

**కథ-ఛాయాగ్రహణం-దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని**

మిరాయ్.. తెలుగు నుంచి మరో పాన్ ఇండియా హిట్ అవుతుందనే అంచనాలు కలిగించిన సినిమా. దీని టీజర్.. ట్రైలర్ అంత గొప్పగా అనిపించాయి. 'హనుమాన్' తర్వాత తేజ సజ్జ మరోసారి సూపర్ హీరో పాత్ర పోషించాడిందులో. సినిమాటోగ్రాఫర్ టర్న్డ్ డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి.విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మిరాయ్' అంచనాలను అందుకుందా? తెలుసుకుందాం పదండి.

### కథ:

కళింగ యుద్ధంలో గెలిచిన అశోక చక్రవర్తి.. జరిగిన ప్రాణ నష్టానికి చింతించి తన దగ్గరున్న దైవ శక్తిని తొమ్మిది గ్రంథాల్లోకి పంపించి వాటిని మంచి కోసం వినియోగించమని ఆదేశిస్తూ తొమ్మిది మంది యోధులకు అప్పగిస్తాడు. ఆ తొమ్మిదిమంది తమ తర్వాతి తరాలకు ఆ గ్రంథాలను వారసత్వంగా అందిస్తూ ప్రపంచాన్ని కాపాడుతుంటారు. ఐతే వందల ఏళ్ల తర్వాత ఈ తొమ్మిది గ్రంథాల శక్తితో ప్రపంచాన్ని శాసించాలనే దుర్బుద్ధితో మహావీర్ నామా (మంచు మనోజ్). ఒక్కో గ్రంథాన్ని చేజిక్కించుకోవడం మొదలుపెడతాడు. మరి ఈ తొమ్మిది గ్రంథాలూ అతడి సొంతం అయ్యాయా.. అతణ్ని అడ్డుకోవడానికి వచ్చిన వేద (తేజ సజ్జ) నేపథ్యమేంటి.. వీరి మధ్య పోరులో అంతిమ విజేత ఎవరు.. అన్నది మిగతా కథ.

### కథనం-విశ్లేషణ:

దైవ భక్తి వెర్సస్ దుష్ట శక్తి.. తెలుగు సినిమా ఆరంభ దశ నుంచి దీన్ని మించిన సక్సెస్ ఫుల్ కథా వస్తువు లేదంటే అతిశయోక్తి కాదు. బాక్సాఫీస్ సక్సెస్ కు ఇది చాలా దగ్గరి దారి. కానీ కాలం మారేకొద్దీ కథలు ఆధునికత సంతరించుకోవడంతో ఒక దశ దాటాక ఈ ఫార్ములాను పక్కన పడేశారు రచయితలు-దర్శకులు. కానీ లైఫ్ ఈజ్ ఎ సర్కిల్ అన్నట్లు.. సినిమా కూడా రింగులు తిరిగి ఇప్పుడు మళ్లీ పాత ఫార్ములా వైపు చూస్తోంది. డివైన్ ఎలిమెంట్స్ చుట్టూ భారీ కథలు రూపుదిద్దుకుంటున్నాయి. కార్తికేయ-2.. కాంతార.. హనుమాన్.. లాంటి చిత్రాల సక్సెస్ తో ఈ ట్రెండు మరింత ఊపందుకుంది. ఐతే కేవలం దేవుడి పేరు చెప్పి కథలు అమ్మేయాలనుకుంటే కుదరదు. ఆ ప్రయత్నం ఒక కన్విక్షన్ తో.. సరైన విజన్ తో చేయాలి. కల్పిత విషయమైనా ప్రేక్షకులను నమ్మించి ఆ ఊహా ప్రపంచంలో విహరింపజేసేలా కథ ఉండాలి. విజువల్ గా ఒక మాయాజాలం చెయ్యాలి. 'మిరాయ్'లో ఈ లక్షణాలన్నీ ఉన్నాయి. పురాణాలతో ముడిపెట్టి రాసిన ఆసక్తికర కథకు.. బిగువైన కథనం.. బలమైన పాత్రలు.. చక్కటి పెర్ఫామెన్సులు.. వావ్ అనిపించే విజువల్స్.. రోమాంచితమైన సంగీతం.. ఇలా అన్నీ తోడవడంతో 'మిరాయ్' తెలుగు నుంచి మరో విజువల్ వండర్ గా తయారైంది.ఒక సినిమాకు పునాది కథ. అది బాగుంటే.. అందులో పని చేసేవాళ్లందరూ ఇన్‌స్పైర్ అయి ది బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. ఆటోమేటిగ్గా ఔట్ పుట్ వేరే లెవెల్లో వస్తుంది. ఇందుకు 'మిరాయ్' ఒక గొప్ప ఉదాహరణ. ట్రెండును ఫాలో అయిపోదాం.. క్యాష్ చేసుకుందాం అని దేవుడు-దుష్టశక్తి అంటూ అతనేమీ మొక్కుబడిగా కథ రాయలేదు. ఎంతో కసరత్తు చేసిన కథను.. ముఖ్య పాత్రలను తీర్చిదిద్దుకున్న విషయం తెరపై స్పష్టంగా అర్థమవుతుంది. తొమ్మిది గ్రంథాలకు సంబంధించి కథా నేపథ్యం ఆరంభంలోనే ప్రేక్షకుల ఆసక్తిని రాబడుతుంది. ఐతే దాన్ని మించి ఈ గ్రంథాలను చేజిక్కించుకుని ప్రపంచాన్ని ఏలాలనుకునే వ్యక్తి స్టోరీ 'మిరాయ్'లో హైలైట్ గా నిలుస్తుంది. మంచు మనోజ్ చేసిన మహావీర్ నామా అనే ఆ పాత్రే సినిమాకు ఆయువుపట్టు. ముందు మామూలు విలన్ పాత్రలాగే అనిపించినప్పటికీ.. దశల వారీగా ఆ క్యారెక్టర్ వెనుక కథను నరేట్ చేసిన తీరు ఆ పాత్ర ఇంటెన్సిటీని పెంచుతుంది. విలన్ పాత్రకు సంబంధించిన బ్యాక్ స్టోరీలో ప్రతి సన్నివేశం కట్టిపడేస్తుంది. క్రమ క్రమంగా పెరిగే ఆ పాత్ర ఆ పాత్ర ఎంతో శక్తిమంతంగా అనిపిస్తుంది. దీంతో దాన్ని ఢీకొట్టే హీరో పాత్ర కూడా ఆటోమేటిగ్గా ఎలివేట్ అయింది. దాంతో పాటే సినిమా బలమూ పెరిగింది.కథ నేపథ్యాన్ని వివరించే ఆరంభ సన్నివేశాల తర్వాత 'మిరాయ్' కొంచెం ఎగుడుదిగుడుగా సాగుతుంది. హీరోకు ఒక లక్ష్యం ఏర్పడి.. దాని కోసం అతను కదిలే వరకు 'మిరాయ్' వేగం పుంజుకోదు. ఫిల్లింగ్ సీన్లు.. అవసరం లేని కామెడీతో ప్రథమార్ధంలో కొంతసేపు 'మిరాయ్' బోర్ కొట్టిస్తుంది. కానీ హీరో కార్య క్షేత్రంలోకి దిగాక మాత్రం కథనం పరుగులు పెడుతుంది. మిరాయ్ అనేది ఒక ఆయుధం. దాన్ని కాపాడే భారీ పక్షి అవతారం అయిన సంపాతిని హీరో ఢీకొట్టి మిరాయ్ ని దక్కించుకునే ఎపిసోడ్ ప్రథమార్ధానికి హైలైట్. అప్పటిదాకా మామూలు సినిమాలా కనిపించే 'మిరాయ్'.. ఆ ఎపిసోడ్ నుంచి విజువల్ గా సినిమాను మరో స్థాయికి వెళ్తుంది. ఇక్కడి నుంచి చివరి వరకు అదే భారీతనాన్ని మెయింటైన్ చేసింది 'మిరాయ్' టీం. ఓవైపు హీరో పాత్ర చేసే అడ్వెంచర్స్.. మరోవైపు విలన్ పాత్ర బ్యాక్ స్టోరీ.. ద్వితీయార్ధాన్ని రసవత్తరంగా మార్చాయి. కొన్ని చోట్ల హీరోకు పెద్దగా ఛాలెంజ్ ఏమీ లేకుండా అంతా కన్వీనియెంట్ గా సాగిపోవడం కొంత నిరాశ కలిగించినా.. అంతలోనే ఈ అసంతృప్తిని మరిపించే ఎపిసోడ్లతో 'మిరాయ్' మేకప్ చేసేస్తుంది. ప్రి క్లైమాక్సుకు రసకందాయంలో పడే 'మిరాయ్'.. పతాక సన్నివేశాలతో కట్టిపడేస్తుంది. శ్రీరాముడి పాత్రతో ముడిపడ్డ ముగింపు సన్నివేశాలు ప్రేక్షకులకు మంచి అనుభూతిని అందిస్తాయి. తెలుగు ప్రేక్షకులనే కాక పాన్ ఇండియా స్థాయిలో ఆడియన్సుని మెప్పించే ఆకర్షణలు 'మిరాయ్'లో ఉన్నాయి. 'హనుమాన్' తర్వాత తేజ సజ్జ నుంచి ప్రేక్షకులు ఆశించే సరైన ఫాలోఅప్ సూపర్ హీరో మూవీ 'మిరాయ్' అనడంలో సందేహం లేదు.



### నటీనటులు:

తేజ సజ్జ అనుభవం కొద్దీ రాటుదేలుతున్నాడు. 'హనుమాన్' సక్సెస్ అతడిలో ఆత్మవిశ్వాసాన్ని బాగా పెంచినట్లుంది. వేద పాత్రలో ఎంతో కాన్ఫిడెంటుగా నటించాడు. మొదట్లో మామూలుగా అనిపించినా.. సినిమా ముందుకు సాగేకొద్దీ తన పాత్ర.. నటన మెప్పిస్తాయి. ద్వితీయార్ధంలో తన పాత్రకు క్రమ క్రమంగా మంచి ఎలివేషన్ దక్కింది. సూపర్ హీరో పాత్రకు అవసరమైన స్క్రీన్ ప్రెజెన్స్ తో తేజ ఆకట్టుకున్నాడు. యాక్షన్ ఘట్టాల్లో అతడి కష్టం కనిపిస్తుంది. మంచు మనోజ్ విలన్ పాత్రలో అదరగొట్టేశాడు. దీని కంటే ముందు నెగెటివ్ రోల్ చేసిన 'భైరవం'లో మాదిరి ఇక్కడ అతడి నటనలో 'అతి' కనిపించలేదు. మహావీర్ నామా పాత్రలో సటిల్ గా విలనిజం పండించాడు. తన లుక్ కూడా బాగా కుదిరింది. బలమైన పాత్ర కావడంతో మనోజ్ బాగా ప్రభావం చూపించగలిగాడు. ఈ సినిమా తర్వాత అతడికి పెద్ద పెద్ద సినిమాల్లో విలన్ రోల్స్ వస్తే ఆశ్చర్యం లేదు. హీరోయిన్ రితిక నాయక్ చూడ్డానికి క్యూట్ గా అనిపిస్తుంది. తన నటన పర్వాలేదు. తన పాత్ర పరిధి తక్కువే. శ్రియ సరన్ కీలక పాత్రలో ఆకట్టుకుంది. తక్కువ సన్నివేశాల్లో కనిపించినా.. సినిమా అంతా తన ప్రభావం ఉంటుంది. జగపతిబాబు.. జయరాం లాంటి సీనియర్ నటులు తమ అనుభవాన్ని చూపించారు. గెటప్ శీను.. వెంకటేష్ మహా.. వెంకటేష్ మహా.. వీళ్లంతా ఓకే.

## సాంకేతిక వర్గం:

'మిరాయ్' సినిమాకు సంగీత దర్శకుడు హరి గౌర తెర వెనుక 'సూపర్ హీరో'గా నిలిచాడు. 'హనుమాన్'తో తన ప్రతిభేంటో చూపించిన హరి.. ఈ సినిమా వరకు విశ్వరూపమే చూపించాడు. బ్యాగ్రౌండ్ స్కోర్ తో సినిమాను వేరే స్థాయికి తీసుకెళ్లాడు హరి. కొన్ని ముఖ్య సన్నివేశాలను అతను స్కోర్ ఎలివేట్ చేసిన తీరు అద్భుతం. అతను కంపోజ్ చేసిన డివోషనల్ థీమ్స్ కూడా బాగున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్ ను చిత్ర బృందం బాగా ఉపయోగించుకుంది. సంపాతి అనే భారీ పక్షితో ముడిపడ్డ సీన్లతో పాటు వీఎఫెక్స్ వాడిన సీన్లన్నీ బాగున్నాయి. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. పీపుల్ మీడియా ఫ్యాక్టర్ ఏమాత్రం రాజీ లేకుండా సినిమాను నిర్మించింది. ఖర్చు పెట్టిన ప్రతి రూపాయీ తెరపై కనిపిస్తుంది. మాటల రచయిత.. స్క్రీన్ ప్లేలో కూడా భాగమైన మణిబాబు కరణం తన ప్రతిభను చాటుకున్నాడు. "మన్ను జీవం.. విత్తు దైవం.. రెండూ కలిస్తే వృక్షం" లాంటి మాటలు ప్రభావవంతంగా అనిపిస్తాయి. ఇక కథా రచయిత-దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఎఫర్ట్స్ గురించి ఎంత పొగిడినా తక్కువే. ఈ కుర్రాడు ఇలాంటి భారీ చిత్రాన్ని ఇంత స్పష్టతతో తీయగలిగాడంటే ఆశ్చర్యం కలగదు. పురాణాలతో ముడిపెట్టి అతను కథ రాసిన తీరు.. దాన్ని తెరపై ప్రెజెంట్ చేసిన వైనం ఆశ్చర్యపరుస్తాయి. కెమెరామన్ కూడా తనే కావడంతో తన విజన్ ను అతను పర్ఫెక్ట్ గా తెరపైకి తీసుకురాగలిగాడు. ఈ సినిమాతో అతను రచయితగా-దర్శకుడిగా ఒకేసారి చాలా మెట్లు ఎక్కేశాడు.

**చివరగా: మెరుపుల 'మిరాయ్'**

**రేటింగ్-3.25/5**



# తడి అందాలతో చెమటలు పట్టిస్తున్న నభా నటేష్!



గ్లామర్ వలకబోయడమే ట్రెండ్ గా పెట్టుకున్న కొంతమంది హీరోయిన్స్ ఎప్పటికప్పుడు అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే చాలామంది హీరోలు గ్లామర్ ఫోటోలతో నెటిజన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. కొంతమంది వ్యక్తిగత విషయాలతో పాపులారిటీ సంపాదించుకుంటే.. మరి కొంతమంది సినిమాల ద్వారా క్రేజ్ పొందుతున్నారు. ఇంకొంతమంది ఇలా గ్లామర్ ఫోటోలతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన అందాలతో అభిమానులను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ప్రముఖ బ్యూటీ నభా నటేష్. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకునే ఈమె.. తాజాగా చీరకట్టులో సరికొత్త అందాలతో అందరినీ మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా నభా నటేష్ ను ఈ ఫోజ్ లో చూసేసరికి కుర్రాళ్ళు సైతం తట్టుకోలేకపోతున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. నేవీ బ్లూ కలర్ చీర కట్టుకొని అందాలతో మెస్మరైజ్ చేసింది. బ్లూ కలర్ చీర కట్టుకొని అందుకు తగ్గట్టుగా జువెలరీ ధరించిన ఈమె.. మెడను బోసిగానే ఉంచేసింది. జుట్టును వదిలేసి నీటిలో కదులుతూ ఫోటోలకు ఫోజులిచ్చింది. నభా నటేష్ తాజాగా తడి అందాలతో షేర్ చేసిన ఈ ఫోటోలలో ఆమె నడుము, ఎద అందాలు హైలెట్ గా నిలిచాయి. మొత్తానికి అయితే ఈమె షేర్ చేసిన ఈ తడి అందాల ఫోటోలు ప్రతి ఒక్కర్ని ఆకట్టుకుంటున్నాయని చెప్పవచ్చు. నభా నటేష్ కెరియర్ విషయానికి వస్తే.. 1995 డిసెంబర్ 11న కర్ణాటక రాష్ట్రం చిక్ మంగళూరు జిల్లా శ్రింగేరిలో జన్మించిన ఈ ముద్దుగుమ్మ.. మంగళూరులో ఇన్ఫర్మేషన్ సైన్స్ లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసింది. మోడల్ గా కెరియర్ ను ఆరంభించింది. ఆ తర్వాత 2015లో శివరాజ్ కుమార్ తో కలిసి కన్నడ మూవీ 'వజ్రకాయ' అనే చిత్రం ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఫెమినా మిస్ ఇండియా బెంగళూరు 2013లో టాప్ టెన్ లో ఒకరిగా కనిపించి అందరిని మెప్పించింది.నభా నటేష్ సినిమాల విషయానికొస్తే.. 2018లో 'నన్ను దోచుకుందువటే' అనే సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. ఈ సినిమాలో సుధీర్ బాబు హీరోగా నటించారు. 2018లో విడుదలైన ఈ సినిమా పరవాలేదు అనిపించుకుంది. ఆర్.ఎస్.నాయుడు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హిందీలో 'ప్యార్ కి జీత్' పేరుతో డబ్బింగ్ చేశారు. ఈ సినిమా తర్వాత అదుగో అనే చిత్రంలో కూడా నటించింది. కానీ పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆ తర్వాత డిస్కో రాజా, సోలో బ్రతికే సో బెటర్, డార్లింగ్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం నిఖిల్ తో కలిసి 'స్వయంభు' అనే సినిమాలో నటిస్తోంది. ఇక ఇందులో సంయుక్త మీనన్ కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# 'బ్యూటీ' ట్రైలర్ చూశారా? మూవీ క్లిక్ అయ్యేలా ఉందే!




సూపర్ హిట్ ఆయ్ మూవీతో మంచి గుర్తింపు సంపాదించుకున్న అంకిత్ కొయ్య లీడ్ రోల్ లో నటిస్తున్న లేటెస్ట్ మూవీ బ్యూటీ. సూపర్ హిట్ ఆయ్ మూవీతో మంచి గుర్తింపు సంపాదించుకున్న అంకిత్ కొయ్య లీడ్ రోల్ లో నటిస్తున్న లేటెస్ట్ మూవీ బ్యూటీ. గీత సుబ్రహ్మణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేం జేఎస్ఎస్ వర్ధన్ వహిస్తున్న ఆ సినిమా.. రియల్ లైఫ్ సంఘటనల ఆధారంగా యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ గా రూపొందుతోంది. నీలఖి పత్ర హీరోయిన్ గా నటిస్తోంది. వానర సెల్యూలాయిడ్, మారుతీ టీమ్ ప్రొడక్షన్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై అడిదాల విజయ్ పాల్ రెడ్డి, ఉమేష్ ఆర్ బన్సాల్ నిర్మిస్తున్న బ్యూటీ మూవీ షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేసుకుంది. మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ తోపాటు సాంగ్ అన్నీ సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. ఇప్పుడు సినిమా సెప్టెంబర్ 19న విడుదల కాబోతుండగా.. మేకర్స్ ట్రైలర్ ను తీసుకొచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తూ.. క్లిక్ అవుతుందనే హోప్స్ ను క్రియేట్ చేస్తోంది. 'ఎప్పుడన్నా నేను నిన్ను కోప్పడితే నన్ను అలా వదిలిపెట్టి వెళ్లిపోకే. నిన్ను వదిలేయడమంటే ఊపిరి వదిలేయడమే కన్నా' అంటూ హీరో హీరోయిన్ బ్యాక్ గ్రౌండ్ డైలాగ్స్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత అందమైన లవ్ ట్రాక్ ను చూపించారు. హీరోయిన్ బర్త్ డే ను ఆమె తండ్రి సెలబ్రేట్ చేస్తారు. అప్పుడు బైక్ ఏది నాన్నా అని అడుగుతుంది. ట్రై చేసినా కానీ కుదరలేదు అని తండ్రి చెబుతారు. అప్పుడు హీరో.. నెక్స్ట్ ఇయర్ కొంటారని నచ్చజెప్పాడు. తల్లి ఏమో.. మీ నాన్న క్యాబ్ డ్రైవర్ అమ్మా.. కలెక్టర్ కాదు అని చెబుతుంది. అప్పుడు హీరోయిన్ క్యాబ్ డ్రైవర్ అలా ఉండాలి కదా కలెక్టర్‌లా ప్రామిస్ లు చేయకూడదని అంటోంది. ఆ తర్వాత ట్రైలర్ సస్పెన్స్ మోడ్ లోకి వెళ్లిపోతుంది. హీరోయిన్ మిస్ అవ్వడంతో ఆమె తండ్రి చాలా ఆవేదన చెందుతారు. అందుకు కారణంగా భావించి హీరోను పోలీసులు అరెస్ట్ చేస్తారు. లాస్ట్ లో నీవు నా లైఫ్ లోకి వచ్చినప్పటి నుంచి అన్నీ కొత్తగా జరుగుతున్నాయిని హీరోయిన్ చెబుతోంది. లిప్ లాక్ సీన్ తో ట్రైలర్ ఎండ్ అవుతోంది. ఓవరాల్ గా ట్రైలర్ అస్సలు బోర్ కొట్టకుండా క్లీన్ గా ఉందని చెప్పాలి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com